
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వాములు కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సెల్ నెం. 9949010118

నందన్ ఎలక్ట్రానిక్స్

డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ




Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 | సంచిక : 228 | ది. 16-11-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| | Vol.No : 24 | Issue No : 228 | Date : 16-11-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


# పెట్టుబడుల పండుగ... ఉద్యోగాల వెల్లువ

- అంచనాలకు మించి విశాఖకు తరలి వచ్చిన పారిశ్రామిక వేత్తలు
- 3 రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు... 16,13,188 ఉద్యోగాలు... 613 ఎంఓయూలు
- 1 గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయెన్స్
- పెట్టుబడులను రాబట్టడంలో ముందంజలో ఉన్న "పవర్"
- 12 రంగాల్లో భారీగా పెట్టుబడులు
- విశాఖ సమ్మిట్ ను బిగ్ హిట్ చేసిన పారిశ్రామిక వేత్తలు
- విశాఖ సాగర తీరాన పెట్టుబడుల సునామీ
- ఫలించిన చంద్రబాబు కృషి... భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషి
- సీఎం సమక్షంలో రూ. 7,63,210 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు
- మంత్రుల సమక్షంలో రూ. 5,62,506 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు





**విశాఖపట్నం,నవంబర్ 15 (వార్తాప్రభ) :** విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి... లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూఙు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

**అంచనాలకు మించి 30 శాతానికి మించి అదనంగా పెట్టుబడులు..** కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజులకోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొనసాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది.

**ముఖ్యమంత్రి సమక్షంలోనే సగానికి పైగా పెట్టుబడులకు ఒప్పందాలు..** మూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగితే... అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు... ఇక చివరి రోజున రూ.48,430 కోట్ల మేర ఎంఓయూలు కుదిరాయి. ఇక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా భారీ ఎత్తునే పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తంగా మంత్రులందరూ కలిసి 490 ఎంఓయూల ద్వారా రూ. 5,62,506 కోట్ల మేర పెట్టుబడులు కుదుర్చుకున్నారు.

**12 రంగాలు... రూ. 13 లక్షల కోట్లు..** మూడు రోజుల పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాలు.. భేటీల్లో అటు ముఖ్యమంత్రి.. ఇటు మంత్రులంతా కలిసి చేసుకున్న ఒప్పందాల ద్వారా 12 రంగాలకు పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడుల్లో టాప్-3లో ఇంధన రంగం, పరిశ్రమలు, మౌళిక వసతుల రంగాలు నిలిచాయి. మొత్తంగా రూ. 13.25 లక్షల కోట్ల మేర పెట్టుబడుల్లో అధిక భాగం ఇంధన రంగానికి వచ్చాయి. ఈ రంగంలో రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తర్వాత పరిశ్రమల రంగానికి రూ. 2,80,384 కోట్లు, మౌళిక వసతుల రంగానికి రూ. 2,01,758 కోట్లు వచ్చాయి.


# ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు.. బీజేపీ, జేడీ(యూ)కి దక్కిన సీట్లు



**పాట్నా,నవంబర్ 15 (వార్తాప్రభ) :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)కే ఎక్కువ ఓట్లు పోల్ అయ్యాయి. అయితే ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ, జేడీ(యూ)కు అత్యధిక సీట్లు దక్కాయి.మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీఏ కూటమి 202 స్థానాలు గెలుచుకున్నది. చెరో 101 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 89 సీట్లు, నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) 85 సీట్లు గెలుచుకున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 19 సీట్లు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 5 సీట్లు, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా 4 సీట్లలో విజయం సాధించాయి. కాగా, మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసింది. అయితే 25 సీట్లలో మాత్రమే విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 61 సీట్లలో పోటీ చేయగా కేవలం 6 స్థానాల్లో గెలుపొందింది. సీపీఐ(ఎంఎల్) రెండు సీట్లు, సీపీఐ(ఎం) ఒక సీటు దక్కించుకోగా సీపీఐ ఏదీ గెలుచుకోలేదు. దీంతో మహాఘటబంధన్ కూటమి 35 సీట్లకే పరిమితమైంది. మరోవైపు ఓటు శాతాన్ని పరిశీలిస్తే బీహార్ ప్రజలు ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు వేశారు. ఆ పార్టీ 23 శాతం ఓట్లు సాధించింది. అయితే గత ఎన్నికల్లో 23.11 శాతం ఉండగా ఈసారి స్వల్పంగా తగ్గింది. 144 స్థానాల్లో పోటీ చేసిన ఆర్జేడీకి మొత్తం 1,15,46,055 ఓట్లు పోలయ్యాయి. అయితే కేవలం 25 సీట్లలోనే ఆ పార్టీ విజయం సాధించింది. సుమారు 42 సీట్లు స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది. కాగా, బీజేపీ ఓట్ల శాతం ఈసారి మరింత పెరిగింది. 2020 ఎన్నికల్లో 19.46 శాతం ఉండగా ఈసారి 20.07 శాతానికి పెరిగింది. గత ఎన్నికల్లో 110 నియోజకవర్గాల్లో పోటీ చేసిన బీజేపీ ఈ ఎన్నికల్లో 101 సీట్లకే పరిమితమైంది. అయినప్పటికీ 1,00,81,143 మంది ఓటర్లు బీజేపీకి ఓటు వేశారు. జేడీ(యూ)కు 19.25 శాతం ఓట్లు పోలయ్యాయి.

# దిల్లీలో రాహుల్‌గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

- జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం గురించి రాహుల్‌కు వివరించిన రాష్ట్ర నేతలు
- ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాహుల్‌గాంధీ





**హైదరాబాద్, నవంబర్ 15 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

# ఎర్ర చందనం రక్షణకు సంకల్పం తీసుకుందాం

- అమూల్యమైన సంపదను భావి తరాలకు అందించాలి
- గత ప్రభుత్వ హయాంలో వన సంపదనూ వదల్లేదు... లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికేశారు
- అక్రమ రవాణా నిరోధానికి డ్రోన్లతో పహారా
- ఎర్ర చందనం ద్వారా వచ్చే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం వనాల అభివృద్ధి, సంరక్షణకు కేటాయింపు
- ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక టాస్క్ ఫోర్సుకు జీవం
- పోలీసు-అటవీ శాఖల సమన్వయం ప్రధానం
- ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధంపై అటవీ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) :** 'ఎర్రచందనం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద. పర్యావరణపరంగానూ, ఆధ్యాత్మికంగానూ, ఆర్థికంగానూ దీనికి ఉన్న ప్రాధాన్యం అపారమైంది. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలి. ఎర్ర చందనం విక్రయాల ద్వారా సమకూరే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం విత్తనాలు జల్లడం, ఎర్ర చందనం వనాలు అభివృద్ధి, సంరక్షణకు కేటాయించే ఆలోచన చేస్తున్నాము' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగ కూడా అక్రమంగా బయటకు వెళ్లకూడదనీ, దీని కోసం ఓ పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వ్యవస్థలన్నీ సమన్వయంతో పని చేస్తే అక్రమార్కుల ఆటకట్టించడం అసాధ్యం కాదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొన్న కింగ్ పిన్స్ ను చట్టం ముందు నిలపడానికి ప్రత్యేక బృందాలను పోలీసు-అటవీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెట్లను నరకడానికి వస్తున్న కూలీలు, మేస్త్రీలు, సూపర్ వైజర్లు, గోదాము కీపర్లు వంటి కిందిస్థాయి వారిని గుర్తించి, వారికి చట్టంపై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ చేసి, ఇతర ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు శనివారం మధ్యాహ్నం అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్ర చందనం పరిరక్షణ, అక్రమ రవాణా నిరోధానికి ఉన్న మార్గాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "2015లో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లోనే దీని కోసం ప్రత్యేకంగా ఆలోచించి రెడ్ సాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. కార్యకలాపాలను విస్తృతం చేశారు. ఐజీ స్థాయి అధికారిని టాస్క్ ఫోర్స్ కు నియమించి, అటవీ-పోలీసు అధికారులతో ప్రత్యేకంగా దళం ఏర్పాటు చేయించి ముందుకు వెళ్లారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత టాస్క్ ఫోర్సును ఓ పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేశారు. తత్ఫలితంగా అక్రమ రవాణాకు ద్వారాలు తెరిచినట్లయింది. ఫలితంగానే 2019-24 మధ్య లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికి అక్రమంగా తరలించారు. నేను ఇటీవల సందర్శించిన తిరుపతిలోని 8 గోదాముల్లో 2,63,267 ఎర్రచందనం దుంగలున్నాయి. కేవలం పట్టుబడిన దుంగలను బట్టి చూస్తేనే సుమారు 2 లక్షల చెట్లు నరికినట్లు అర్థమవుతోంది. మరి అక్రమ మార్గాల్లో ఎన్ని లక్షల చెట్లను నరికివేశారో ఊహకు అందటం లేదన్నారు. ఎర్రచందనం అనేది పర్యావరణహితమైన చెట్టు. అత్యంత పటిష్టంగా శేషాచలం అడవుల్లో మాత్రమే పెరిగే అరుదైన వృక్షం. ఇక నుంచి ఎర్రచందనం ఒక్క దుంగ కూడా బయటకుపోకుండా చేయాలి.

# చేయి చేయి కలుపుతాం...అవినీతిని అరికడతాం

## హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది ప్రతిన- మానవహారం, పాదయాత్ర




**హైదరాబాద్ ,నవంబర్ 15 (వార్తాప్రభ) :** తెలంగాణా ప్రభుత్వ జీరో టాలెరెన్స్ విధానానికి అనుగుణంగా విధులను నిర్వహించాలన్న సంకల్పంతో హౌసింగ్ కార్పొరేషన్ లో పలు వినూత్నమైన కార్యక్రమాలను చేపట్టారు. అవినీతి,లంచం అనేవి లేకుండా పూర్తి పారదర్శకంగా గృహ నిర్మాణ పథకాల లబ్ధి చేకూరుతుందనే అంశంపై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో హైదరాబాద్ లోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం నాడు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ విపి గౌతం నేతృత్వంలో దీనికి అనుగుణంగా ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలనుంచి వచ్చిన ప్రాజెక్టు డైరక్టర్లు, మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు తదితర స్థాయిల్లోని అధికారులతో పాటు, ప్రధాన కార్యాలయంలోని ఉన్నతాధికారులు, సిబ్బంది అందరూ కలిసి శనివారం సాయంత్రం అవినీతికి వ్యతిరేకంగా హైదరబాద్ లిబర్టీ సమీపంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినీతికి వ్యతిరేకంగా చేపడుతున్న కాల్ సెంటర్ , హెల్ప్ డెస్క్ తదితర వివరాలతో కూడిన కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించారు.


## దస్తావేజు పోయినది

చెన్నైలోని కె.కె. నగర్ లో నివసిస్తున్న శ్రీమతి కంచర్ల రత్తమ్మ అలియాస్ రత్నకుమారి అను నేను ప్రస్తుతం తాత్కాలికంగా మా అమ్మ గారి ఊరు అయిన కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, తిప్పనగుంట గ్రామం డోర్ నెంబర్ 53 లో వుంటున్నాను. నేను పనిమీద 8 నవంబర్, 2025 తేదీన హనుమాన్ జంక్షన్ వెళ్ళి తిరిగి బస్ లో తిప్పనగుంటకు వచ్చి చూసుకోగా నా పేరు మీద గల కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నంబర్ 921/1971 ఉన్న కవరు కనబడలేదు. ఎంత వెదికినా దొరకలేదు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈ దిగువ ఫోన్ నెంబర్ కు తెలియజేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

**ఫోన్ నెంబర్ : 6374165323**


# గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ - అంచనాలకు మించి గ్రాండ్ సక్సెస్

- ఏపీలో పెట్టుబడులకు సేఫ్‌జోన్ ఇమేజ్ పూయడంతో భారీగా ఇన్వెస్టర్స్ ఆసక్తి
- కేవలం రెండు రోజుల్లోనే ?11 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు
- చివరి రోజున మరింత భారీ పెట్టుబడులు ఆశాజనకం
- రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు & గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి

**విశాఖపట్నం,నవంబర్ 15 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఊహించిన దాని కంటే దుమ్ము రేపే స్థాయిలో సక్సెస్ అయ్యిందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి తెలిపారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుల రెండో రోజు మీడియా కేంద్రంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన రాష్ట్రంగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారని,గత రెండు రోజుల్లో ?11 లక్షల కోట్లకు పైగా ఎంఓయూలు కుదిరాయని చెప్పారు. ఇవాళ భారీగా ఇన్వెస్టర్లు సమ్మిట్‌కు వస్తుండటంతో మరింత పెద్ద పెట్టుబడులు నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదర్శిత్యం, మంత్రి లోకేష్ నాయకత్వం మీద విశ్వాసంతోనే ఇన్వెస్టర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. పెట్టుబడిదారులకు కావాల్సిన మౌలిక వసతులు, ప్రభుత్వ భూముల వివరాలు కూడా అందజేశామని చెప్పారు. రాష్ట్రంలోకి వస్తున్న పెట్టుబడులతో లక్షలాది ఉద్యోగాల సృష్టి జరగనుందని, ముఖ్యంగా విదేశీ పెట్టుబడిదారులు వైజాగ్%-





%ఆంధ్రప్రదేశ్ ను అత్యంత సురక్షిత పెట్టుబడి గమ్యంగా చూస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.ఇప్పటికే ?8,33,000 కోట్ల పెట్టుబడులు ఫైనల్ అయ్యాయని, శనివారం తేదీన వచ్చే భారీ అనౌన్స్‌మెటంట్స్‌తో రాష్ట్రం ఇంకా వెలుగొందుతుందని తెలిపారు."సన్‌రైజ్ ఆంధ్ర వైబ్రంట్ ఆంధ్ర" వైపు రాష్ట్రం దూసుకెళ్తోంది అని మంత్రి పార్థ సారథి స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న తగ్గని కరెంటు బిల్లులు




విస్సన్నపేట,నవంబర్ 15 (వార్తాప్రభ) : నవ్యాంధ్రలో గ్రామపంచా యతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికల నగారా మోగనున్న వేళ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గకపోవడం పట్ల సర్వత్ర ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. డోర్ లాక్ గృహానికి మూడు యూనిట్లు (72 80 –72 83 ) ఖర్చు అయినట్లు చూపిస్తూ 239 బిల్లు వేయటం అర్ధం కాని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది అని చెప్పవచ్చు. ఎనర్జీ చార్జెస్ 5.70, ఫిక్స్ చార్జెస్ 20 రూపాయలు కస్టమర్ చార్జెస్ 25 రూపాయలు ట్రూ డౌన్ 4 / 24 సంవత్సరం 31. O2 రూపాయలు, ఎఫ్ పి సి ఎ చార్జెస్ 2/23 గత ప్రభుత్వానికి సంబంధించి 138. 11 పైసలు, 9/23 మాసానికి సంబంధించి79.45 పైసలు, 9/25 నెలకు సంబంధించి రూపాయి 20 పైసలు వసూలు చేయడం జరుగుతుంది గత కొన్ని నెలలుగా డోర్ లాక్ నెంబర్లకు కూడా వసూలు చేయటం ఏమిటని మంచి ప్రభుత్వంలో గత ప్రభుత్వానికి సంబంధించి ప్రస్తుత గవర్నమెంటులో ఎలా వసూలు చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# రెండు అవార్డులు సాధించిన వందేమాతరం మూవీ





విస్సన్నపేట,నవంబర్ 15 (వార్తాప్రభ) : రెయిన్బో చిల్డ్రన్స్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కాంపిటీషన్ నందు రత్నం ఫిలిం వందేమాతరం మూవీ రెండు అవార్డులు సాధించినట్లు డైరెక్టర్ రత్నం మీడియా సమావేశంలో తెలియజేశారు. ఉత్తమ నటుడుగా రాజాకు బెస్ట్ డైరెక్షన్ గా తనకు అవార్డులు సాధించటం గర్వకారణంగా ఉందన్నారు. ఈ అవార్డులు సాధించినందుకు చిత్రంలో పనిచేసిన అన్ని శాఖల వారికి అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం తెల్ల దేవరపల్లి గ్రామంలో నటుడు రాజా స్వగ్రామం అని డైరెక్టర్ నరసాపురం గ్రామానికి చెందిన వ్యక్తి కావడం ఇద్దరూ ఒక జిల్లా వారే ఒక మండలం వారే కావటం ఒకే సినిమాకి ఉత్తమ నటుడు ఉత్తమ డైరెక్టర్ రావటం మరువలేని మరపురని మధురమైన మహోన్నతమైన సంఘటనగా చెప్పుకోవచ్చు. స్వగ్రామం నరసాపురం లో ధూంధాం గా బాణాసంచాలు కాల్చారు. పలువురు పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# ఏఎంసి సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన చైర్మన్




పెదన,నవంబర్ 15 (వార్తాప్రభ) : పెదన మార్కెట్ యార్డ్‌లో సిబ్బందికి దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భీముని అనంత లక్ష్మీ శనివారం నిర్వహించారు. సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. మార్కెట్ యార్డ్ నిర్వహణ, రైతులకు సేవలు అందించడంలో సిబ్బంది పోషిస్తున్న బాధ్యతలు కీలకమని పేర్కొంటూ వారి శ్రేయస్సు కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి మురళీ డైరెక్టర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి హైకోర్టు అడ్వకేట్, హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ ఫౌండర్ బరిగ అయ్యప్ప విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టం 2019, బాల్య వివాహ లా నిషేధ చట్టం 2006, సమాచార చట్టం 2005, సైబర్ క్రైమ్, ఫోక్స్ ఆక్ట్ 2012 పై అవగాహన కల్పించారు. 112 ఇండియా యాప్. ఇవి టీజింగ్, చైన్స్ స్నాచింగ్, మొదలగు ప్రమాదాలు జరిగినప్పుడు ఐదు నిమిషాల్లో ఆ నెంబర్ కి ఫోన్ చేయంగానే వస్తారు. 1930 సైబర్ క్రైమ్ కి 1033 నేషనల్ హైవే ప్రమాదాలు 139 రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ గురించి తెలియజేశారు. కళాశాల స్కూల్ విద్యార్థులు ఈ విషయాలు మాకు ఎంతో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కళ్ళు యాప్ డౌన్లోడ్ చేసుకుంటాం అని ఇంత మంచి కార్యక్రమానికి మమ్మల్ని పిలిచినందుకు గ్రంథాలయాలు ధన్యవాదాలు తెలియజేసే విద్యార్థులు ఎంతో ఆనందం చెందారు వివిధ స్కూల్స్ విద్యార్థులు కార్యక్రమంలో 100 మంది దాకా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలు కే రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

● ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది ● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్







మైలవరం,నవంబర్ 15 (వార్తాప్రభ) : నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC), మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీకి పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎన్డీఏ కూటమి విశేష కృషి చేస్తోందని తెలిపారు. ఏపీలో పెట్టుబడులను పెట్టి పరిశ్రమలను నెలకొల్పడంపై సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆయా సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెండు రోజుల్లో రూ. 11.92 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 400 అవగాహన ఒప్పందాలు కుదిరాయన్నారు. వీటి ద్వారా మొత్తం 13.32 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కని, వాటి ని సాకారం చేసుకోవడానికి కష్టపడి చదువు కోవాలని సూచించారు. డాక్టర్ హనిమిరెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ అమెరికా వెళ్లి, పేరు ప్రఖ్యాతులు పొంది మాతృభూమిపై మమకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఆర్థికంగా చేయూత నిస్తున్నారని కొనియాడారు. కళాశాల లో కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. విద్యాదాత, డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను క్రైస్తవులకు తెలియజేస్తాం..

●క్రైస్తవ అభివృద్ధి టీడీపీకే సాధ్యం ● టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు



గన్నవరం, నవంబర్ 15 (వార్తాప్రభ) : తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులకు తెలియజేస్తామని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. గన్నవరం గౌడ పేట లోని ఇమ్మనియెల్ ఫెలోషిప్ చర్చి లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. స్వయం ఉపాధి సబ్సిడీ లోన్లు, విదేశీ విద్య, పాస్టర్లకు గౌరవ వేతనం, జెరూసలేం యాత్ర, పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ మూడు సంవత్సరాల ఉన్న కాల పరిమితిని 10 ఏళ్లకు పెంచి రెన్యువల్ చేసుకున్నందుకు అవకాశం కల్పించారని, చర్చి నిర్మాణాలకు నిధులు, బరియల్ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు నిధులుమంజూరు చేయడం జరిగిందన్నారు. భారత దేశం లో ఏ ముఖ్య మంత్రి ఇవ్వని సంక్షేమ పథకాలు ఒక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు ఇన్ని సంక్షేమ పథకాలను ఇస్తున్నందులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్రైస్తవ ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ కె జె వి ప్రసాదరావు, బిషప్ గుడ్డేటి జార్జ్, బిషప్ టి యేసురత్నం, బిషప్ ఎన్ డేవిడ్ రాజు, బిషప్ డి రాజు క్రిస్టియన్ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# భారీ పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం

–టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ పి చంచల్ బాబు యాదవ్



నెల్లూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన పరిశ్రమల సదస్సుకు భారీ పెట్టబడును తీసుకురావడం చిత్రాత్మక నిర్ణయమని తెలుగుదేశ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి. చంచల్ బాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలకు పెట్టుబడును పెట్టేటందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి దేశాల నుంచి సుమారు 60 దేశాల ప్రతినిధులు విచ్చేయడం, రాష్ట్రానికి 12 లక్షల కోట్ల పరిశ్రమలకు ఒపొందాలు చేసుకోవడం ఇది ఒక చారిత్రక నిర్ణయం అన్నారు. ఈ పరిశ్రమల వలన రాబోవు రోజులలో 13 లక్షల ఉద్యోగాలు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అవకాశం కలుగుతుందన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అమర్ రాజా లాంటి పరిశ్రమ పక్క రాష్ట్రం తెలంగాణకు వెళ్లే పరిస్థితులు కల్పించారనీ, అలాగే రాష్ట్రంలో రిలయన్స్ ఇతర రాష్ట్రాలకు వెళ్లినాయన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే గొప్ప పరిశ్రామిక రాష్ట్రంగా కాబోతుందనీ, కేవలం చంద్రబాబు నాయుడు మీద ఉన్న నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమ కంగా అన్ని విధాల ముందుకు పోతుందని తెలియజేస్తున్నా అని చంచల్ బాబు యాదవ్ అన్నారు.

# ఫోటోగ్రఫీ రంగంలో అధునాతన టెక్నాలజీ : చక్రపాణి విజయ్ కుమార్



హనుమాన్ జంక్షన్,నవంబర్ 15 (వార్తాప్రభ) : ప్రస్తుత పరిస్థితుల్లో ఫోటో గ్రాఫర్లు అనేక మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ & వీడియో గ్రాపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లోని మనోహర్ కాంప్లెక్స్ లో చాపల మురళి ఏర్పాటు చేసిన సురేఖ ఫోటో స్టూడియో ను విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం నేడు కొత్త వరవడిలో నూతన టెక్నాలజీ తో చెప్పలేని మార్పు వచ్చిందన్నారు. మనం కూడా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి అన్నారు. ముందుగా హనుమాన్ జంక్షన్ తదితర గ్రామాలనుండి వచ్చిన పాస్టర్స్ ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, సీనియర్ ఫోటో గ్రాపర్స్ ఘంటా శ్రీనివాస్, అంబళ్ళ వెంకట రంగారావు, వేల్పూరి రంగబాబు, పాస్టర్లు తొంబంద్రు పేతురు, జూట్టు అబ్రహం, కే. శుభాకర్, బి.డేవిడ్ రాజు, మావులూరి ఇమ్మాని యెల్, విజయ్ బాబు, చౌటపల్లి పేతురు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి క్షేత్రంలో ఘనంగా లక్ష బిల్వార్చన కోటి దీపోత్సవం





పెదన,నవంబర్ 15 (వార్తాప్రభ) : పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పెదన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) పర్యవేక్షణలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఉపాలయం నందు లక్ష బిల్వార్చన కోటి దీపోత్సవం పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గోపూజ గణపతి పూజ మహాన్యాసం 26 రకముల ద్రవ్యములతో శివ స్వామి వారికి అభిషేకం లక్ష బిల్వార్చన కార్యక్రమాలను పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత సభ్యులు ఆలపాటి ఆనంద విఠల్ ధనలక్ష్మి దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కోటి దీపోత్సవం ఈ సందర్భంగా నిర్వహించిన కోటి దీపోత్సవం పూజా కార్యక్రమంలో డా. కొల్లూరి చిన్న మంజులత మామిడి వరప్రసాద్ కవిత రాణి దేసు శ్రీను లక్ష్మి వంకదారు గుప్తా లక్ష్మి ఆత్మకూరి సాయివరప్రసాద్ పద్మావతి బోధినపల్లి శ్యాంప్రసాద్ నాగలక్ష్మి ఆలపాటి ఆనంద విఠల్ ధనలక్ష్మి , ఆలపాటి శ్రీనివాస కృష్ణ ప్రసాద్ ధనలక్ష్మి గోకవరపు సుబ్రమణ్యం లక్ష్మి కుమారి దంపతులతో పాటు జవాజి నాగరాజు మాదాల శృతి నిక్షిప్త, కన్య తదితరులతో శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు నేతృత్వంలో కోట సతీష్ శర్మ యాగ్నికమున అర్చకులు శర్మ, భవాని, ఓంకార్ చర్వాన్, శివ తదితరులు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటి దీపోత్సవం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కోటి వత్తుల దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో జీవించాలని కార్తీక దామోదరుడుని ప్రార్థించమన్నారు డా. కొల్లూరి. ఈ కార్యక్రమానికి పెదన పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ శివ స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు మంత్రపుష్ప తీర్థ ప్రసాదములు అందజేశారు.

# పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి రక్షణ కవచం - మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి




విసన్నపేట,నవంబర్ 15 (వార్తాప్రభ) :స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో మండల తహసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి మాట్లాడుతూ మన ఇంటి ఆవరణ పరిసరాల పరిశుభ్రత మన అలవాట్లు మన ఆరోగ్యానికి రక్షణ కవచమని అన్నారు. పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు సమయం కేటాయించాలని స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటామని స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రతి అన్యాయాల వినియోగం తదితర అంశాలపై మా తోటి వారికి అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. విసన్నపేట మండల కేంద్రంలో గ్రేడ్ వన్ గ్రామ కార్యదర్శి హరికృష్ణ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ సహాయ సహకారాలతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, ఏవో ప్రసాద్, ఆర్ ఐ సుజాత, సీనియర్ అసిస్టెంట్ మండల ప్రజా పరిషత్ ప్రసాద్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దతు ధర గోడపత్రికను ఆవిష్కరించిన ఎఎంసి చైర్పర్సన్ అనంతలక్ష్మి



పెదన,నవంబర్ 15 (వార్తాప్రభ) : పెదన మార్కెట్ యార్డ్‌లో ప్రభుత్వ వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర గోడ పత్రికను మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భీముని అనంత లక్ష్మీ విడుదల చేశారు. రైతులకు లభించే మద్దతు ధరలు కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ కరపత్రికలో పొందుపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్‌పర్సన్ అనంత లక్ష్మీ రైతులు ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర పథకాలను సద్వినియోగం చేసుకుని లాభాలు పొందాలని సూచించారు. రైతులకు సహాయకరంగా పారదర్శకంగా వ్యవసాయ కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుఅధికారులతో పాటు మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపులో సుమన్ కీలకపాత్ర

–ఎపిసిసి ఓబీసీ చైర్మన్ శౌంఠి నాగరాజు



పెదన,నవంబర్ 15 (వార్తాప్రభ) : జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంలో కీలక పాత్ర పోషించినందుకు గాను లెజెండరీ నటుడు సుమన్ ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓబీసీ కాంగ్రెస్ చైర్మన్ శౌంఠి నాగరాజు శనివారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమన్ నాగరాజు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రజల సమస్యలు, అలాగే రాష్ట్రంలో బీసీ సంఘాలను మరింత బలపరచే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర అభివృద్ధిలో బీసీ సమాజం పాత్ర ఎంతో ముఖ్యమని పార్టీ బలపాటుకు ఈ వర్గాల ఐక్యత నాయకత్వం అవసరమని శౌంఠి నాగరాజు నాయకత్వంలో రాబోయే రోజుల్లో బీసీ సంఘాల సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు, చర్చలు అవగాహన సమావేశాలు నిర్వహించేందుకు సుమన్ సూచనలు చేశారు .

# "ప్రకృతి ఉత్తమ గురువు" పై వ్యాసరచన పోటీలు



గుంటూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక టి జె పి ఎస్ కళాశాల గ్రంథాలయ విభాగం వారి ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేది ఉదయం 11 గంటలకు" భవిష్యత్తులో కృత్రిమ మేదస్సు యొక్క పాత్ర "అదే విదంగా "ప్రకృతి ఉత్తమ గురువు"అనే అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి పేర్కొన్నారు. ఈ వ్యాస రచన తెలుగు,ఇంగ్లిష్ భాషలలో రాయవచ్చునని పేర్కొన్నారు. ఈ వ్యాస రచన పోటీలలో పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొనటానికి అర్హులని, ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, అదే రోజు విజేతలకు మరియు కొంత మంది విద్యార్థులకు ప్రోత్సాహ%శీ% కింద నగదు బహుమతి గా ఇవ్వబడుతుందని. చెప్పారు. ఏమైనా సందేహాలుంటే డిగ్రీ, పి జి లైబ్రరీ అధికారులు కె పద్మజ 9959335914,బి సాయి కళ 9347247009 నంబర్లకు కాల్ చేయవచ్చని చెప్పారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన గనులు మాజీ ఎమ్మెల్సీ టి.డీ. జనార్ధన్



విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పాల్గొని పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో వంద సంవత్సరాలు క్రితం ఉన్న పుస్తకాలను, తాళపత్ర గ్రంథాలను, మతములు, చరిత్రలు, సాహిత్యం, విజ్ఞాన సర్వస్వాలు, ఆరోగ్యం, వాస్తు, జ్యోతిష్యం, గజిట్స్ ప్రదర్శించబడును. ఈ ప్రదర్శన కు విచ్చేసి చిన్నారులను ఉద్దేశించి టిడిపి అగ్ర నాయకులు టి డి జనార్ధన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన గనులు అని ఎన్నో రకాల పుస్తకాలు ఉన్నాయని ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే మంచి మేధావులు అవుతారు ఉన్నత శిఖరాలకు వెళతారు కాబట్టి ప్రతి విద్యార్థి పుస్తక పఠనం చిన్ననాటి నుంచే అలవాటు చేసుకోవాలని.. ఇక్కడ భద్రపరిచిన పాత దినపత్రికలు తనకు స్వర్గీయ ఎన్టీఆర్ గారు జీవిత చరిత్రకు ఎంతో ఉపయోగపడినవని ఇట్లాంటి వాటిని పదికాలాలు ఉండేటట్లు భద్రపరుచుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కే రమాదేవి, సిబ్బంది జి ఉమారాణి, వై ధనలక్ష్మి, డి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, పి .ఫణి బాబు, సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు, లైబ్రరీఎన్ మల్లికా, లతా,వివిధ స్కూల్స్ నుంచి 100 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల్లో రైతుల ముసాయిదా జాబితా

జి.కొండూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : ఖరీఫ్ సీజన్ 2025లో పంటలు వేసి పంట నమోదు చేసిన రైతుల ముసాయిదా జాబితా ను నవంబర్ 14 నుంచి 17 వరకు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచిన్నట్లు స్థానిక మండల వ్యవసాయ అధికారి కె. సిహెచ్. సూరిబాబు శనివారం ప్రకటనలో తెలిపారు. ఏవైన అభ్యంత రాలు ఉంటే తెలియజేయవచ్చు అని పేర్కొన్నారు.

# నూతన కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించిన కోలన్ హనుమంత్ రెడ్డి





**జగద్గిరిగుట్ట, నవంబర్ 15, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించబోయే కల్యాణ మండప నిర్మాణ పనులను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించానని అన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, మేడ్చల్ ఎస్సీ సెల్ కన్వీనర్ చెన్నయ్య, డివిజన్ అధ్యక్షులు గణేష్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ భాయ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, భరత్ గౌడ్, అలేటి శ్రీనివాస్, యువరాజ్, చంద్రశేఖర్, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, ఆర్.కే., సోమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ.

**మాజీమంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి**





**జవహర్ నగర్ నవంబర్ 15:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవిన్యూ కార్యాలయంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంజూరు అయినా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 55 మంది లబ్ధిదారులకు మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య, జవహర్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లతో కలిసి 55 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులకు భంగం కలిగించవద్దు

**కాకినాడ, నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సిహెచ్ లక్ష్మి ఆదేశాలతో జిల్లా వెంకటరావు ఆధ్వర్యంలో కాకినాడ నుండి సామర్లకోట వరకు ప్రయాణించిన ప్రయాణికులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. నేటి బాలలంతా రేపటి పౌరులని వారి హక్కులకు భంగం కలిగించరాదని తెలిపారు. మన దేశంలో ప్రతి ఏటా నవంబర్ 14 నుంచి 20 వరకు అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. సమాజంలో అందరిలాగే చిన్నారులకు హక్కులు ఉన్నాయని రైలు ప్రయాణికులకు గుర్తు చేశారు. బాలల ఉన్నత భవితకు తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. ఎవరైనా అపరిచితులు బాలలపై దాడి చేస్తే చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి జి .విజయ, కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు, శిశు గృహం మేనేజర్ రేవతి, కౌన్సిలర్ దుర్గారాణి, సోషల్ వర్కర్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా విద్యానిధికి 5,116-/ విరాళం అందించిన చెక్కా సుబ్బారావు

**హనుమాన్ జంక్షన్, నవంబర్ 15(వార్తాప్రభ)**మానవతా ఉమ్మడి కృష్ణాజిల్లా విద్యానిధికి 5,116 రూపాయల విరాళంమానవతా స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో మానవతా పూర్వ అధ్యక్షులు ప్రస్తుత డైరెక్టర్ చక్కా సుబ్బారావు 5,116 /- రూపాయలు విరాళం విద్యానిధి చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు కి అందించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ సుబ్బాచారి, బాణాల నరసింహారావు , పాబోలు గణేష్ బాబు ,మరీదు వెంకటస్వామి, కొట్నాని రామచంద్రరావు, గంటా ఇందిరా దేవి, గంటా సత్యన్నారాయణ, నారగాని కొండలరావు, జన్యావుల సత్యన్నారాయణ, వడ్డి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# కాన్సన్ట్రేషన్"తో బెస్ట్ స్కోర్ ఈజీ!!

- అధ్యయనంతో మంచి మార్కులు సాధించవచ్చు
- ముఖ్యమైన వాటికి ప్రాధాన్యత ఇస్తూ రివిజన్ చేయాలి
- టైం మేనేజ్మెంట్ పాటిస్తూ తప్పులు సరిదిద్దుకోవాలి
- ఇంగ్లీష్ హెచ్ఓడి డాక్టర్ జి.సుబ్బారావు






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**"కాన్సన్ట్రేషన్"తో బెస్ట్ స్కోర్ ఈజీ అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి విద్యార్థులకు ఇంగ్లీష్ హెచ్ఓడి డాక్టర్ జి.సుబ్బారావు సూచించారు. ఈ మేరకు శనివారం డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కొరకై సిలబస్ గైడెన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాంబశివరావు అధ్యక్షతన కొనసాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ మారుతి హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు లెక్చరర్లు మాట్లాడుతూ.....పరీక్షల్లో మంచి స్కోర్ సాధించడానికి, సిలబస్ను చిన్న భాగాలుగా విభజించుకుని, ప్రతి భాగాన్ని క్రమంగా చదవాలి అని తెలిపారు. నోట్స్ తయారు చేసుకొని పాత ప్రశ్నపత్రాలను సాధన చేయాలి అని సూచించారు. ముఖ్యమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం, పునశ్చరణ చేయడం, స్వీయ-పరీక్షలు తీసుకోవడం అలాగే ముఖ్యమైన వాటిని గుర్తించి, వాటిని పదేపదే రివిజన్ చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని తెలిపారు.

# జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 కార్యాలయంలో అగ్నిప్రమాదం

**రెవెన్యూ విభాగంలోని పలు ముఖ్యమైన రికార్డులు, ఫైళ్లు, పత్రాలు దగ్ధం**






**కుత్బుల్లాపూర్, నవంబర్ 15, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం 25 రెవెన్యూ విభాగం లో గురువారం సాయంత్రం సుమారు 5 గంటల 15 నిమిషాల ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. మొదటి అంతస్తులో మంటలు చెలరేగి దట్టమైన పొగలు ఒక్కసారిగా రావడంతో లోపల ఉన్న ఉద్యోగులు బయటకు పరుగులు తీయడంతో ప్రాణ నష్టం జరగలేదు. అక్కడున్నవారు వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదంలో రెవెన్యూ విభాగం లోని పలు ముఖ్యమైన రికార్డులు ఫైళ్లు, పత్రాలు తగలబడిపోయాయి. ఇందులో ఏమైనా కీలకమైన రికార్డులు, పత్రాలు ఉండి కావాలని తగలబెట్టారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి



కార్యాలయంలో ఒక ఎల్పిజి సిలిండర్ కూడా కాలిపోయి ఉన్నట్టు తెలుస్తోంది. అసలు కార్యాలయంలో సిలిండర్ ఉండడమేమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం ఓ కాంగ్రెస్ నాయకుడు డి.సి ని కలిసి వెళ్లినట్టు సమాచారం. ఆ నాయకుడు వెళ్లిన నాలుగు రోజుల కే ఇలాంటి ఘటన జరగడం పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ప్రమాదానికి గల కారణాలు ఏమిటని డీసిని వివరణ అడగగా తాను ప్రమాదం జరిగిన రోజు లీవ్ లో ఉన్నానని, షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగి ప్రమాదం జరిగి ఉండవచ్చని, ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు.

# నిజాయితీ గల ఎంఆర్ఓ ట్రాన్స్ఫర్ అయ్యారు.. అవినీతి ఎంఆర్ఓ వచ్చారు..

**ఆందోళన చెందుతున్న కాప్రా మండల ప్రజలు.. పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలు.. జోబులు నింపుకుంటున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది..**



**జవహర్ నగర్, నవంబర్ 15:(వార్తా ప్రభ)**అక్రమ నిర్మాణాలపై, కబ్జాలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా? అవునా, చూస్తాం అంతవరకె.. వెంటనే కాప్రా ఎంఆర్?ఓను, సిబ్బందిని బదిలీ చేయాలంటున్న స్థానికులు..పాత ఎంఆర్ఓ విధుల కోసం ఎంతవారితోనైనా ధైర్యంగా ఎదుర్కొంటూ.. అక్రమార్కులను ఆట ఆడించేవారు.. కొత్తగా వచ్చిన ఎంఆర్?ఓ స్పెషల్ గా కాసులు నింపుకోడానికి వచ్చినట్లున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కాప్రా మండల ఎంఆర్?ఓగా నెల రోజులయినా గడవకముందే పేద ప్రజలకు చెందవలసిన ప్రభుత్వ భూములను అన్యాక్రాంతమవుతున్నా అమ్యామ్యాలు అందడంతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గుసగుసలాడతున్నారు. కాప్రా మండల పరిధిలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్? పరిధిలొ పలు కాలనీలలో యధేశ్చగా అక్రమ నిర్మాణాలు జరిపిస్తున్నారు. గత ఎంఆర్ఓ తమ నోటీసుకు వచ్చిన వెంటనే కూల్చివేతలు చేయించేవారు. కాని ఇప్పుడు అలా కాకుండా ప్రస్తున్న తహసిల్దార్? అక్రమ నిర్మాణాలకోసమే పోస్టింగ్ చేయించుకున్నారని అనుకుంటున్నారు. ఇప్పటికైనా పేద ప్రజలకు చెందవలసిన ప్రభుత్వ భూములను కాపాడాలని, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మై కళ్యాణ్ జ్యువెలరీ వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలి.-లంక లితీష్

**మై కళ్యాణ్ జ్యాయలరీ సెలబ్రేషన్స్ లో పాల్గొన్న లితీష్**




**మైలవరం:నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మై కళ్యాణ్ జ్యువెలరీ వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ అన్నారు. మైలవరం పట్టణంలోని మై కళ్యాణ్ జ్యువెలరీ 13 సంవత్సరాల సెలబ్రేషన్స్ సందర్భం గా జ్యువెలరీ యాజమాన్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లితీష్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యువెలరీ యాజమాన్యానికి లితీష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దూరు బాలకృష్ణ సామజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ, మైనార్టీ నాయకులు షేక్ బాజీ, మమ్ము, బీసీ నాయకులు బుడిపూడి వెంకటరావు, పరికల సాంబయ్య, జ్యువెలరీ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగూరులో బిజెపి నాయకుడు దౌర్జన్యం.

**బిజెపికి చెందిన రాష్ట్ర నాయకుడు కనుసన్నల్లో కబ్జా.**





**పెనమలూరు,నవంబర్ 15 ( వార్త ప్రభ ప్రతినిధి)**గంగూరు ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న సుమారు ఆరెకరాల స్థలం నా పేరున అనగాకందిమళ్ల రాజరాజేశ్వరి పేరు మీద రిజిస్ట్రేషన్ అయ్యి ఉంది. నాకు బంధువులు అయినటువంటి బిజెపి పార్టీలో ఉన్న వారు నా స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు అంటూ విలేకరుల సమావేశంలో రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కందమల్ల రాజేశ్వరి మీడియాతో మాట్లాడుతూ సొంత చెల్లెలు అయిన చెరుకూరి విజయేశ్వరి, కిలారు అమరేశ్వరి మరియు అమరేశ్వరి భర్త కిలారు దిలీప్ కుమార్ అనేవారు నా ఆస్తిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ ఆస్తి తన పిన్ని వల్ల సంక్రమించిందని తనకు విజయేశ్వరి, దిలీప్ ల నుంచి ప్రాణహాని ఉందని, గతంలో తన భర్త పై కూడా దాడి చేశారని అన్నారు. వీరిపైన పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. 2020 డిసెంబర్లో స్వయంగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఈ స్థలం రాజేశ్వరి కి చెందుతుందని రెవెన్యూ అధికారులు ఎండార్స్మెంట్ కూడా చేసినట్లు ఆమె తెలిపారు. అప్పటి తాసిల్దార్ ఈ భూమి నాకే చెందుతుందని బదిలీ చేయగా, నా స్థలమును ఆక్రమించుకొని ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకుడు చెరుకూరి రామోజీరావు కోడలు చెరుకూరి విజయేశ్వరి నా స్థలంలో ఈనాడు కార్యాలయం కానీ ప్రియా పికిల్స్ సంస్థ గాని పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నాకు సమాచారం ఉందన్నారు. నిన్న ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించగా గోడలు, రేకులు, మొత్తం కూల్చివేశారని ఎందుకు కూల్చివేస్తారని ప్రశ్నించినందుకు బిజెపి నాయకుడు తన భర్త పై దాడికి ప్రయత్నించారని వాపోయారు. తన స్థలాన్ని కబ్జా చేయకుండా తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# సొంత ఖర్చుతో "యూత్ భవన్" నిర్మించిన కార్పొరేటర్ "రాగం"



**శేరిలింగంపల్లి,నవంబర్ 15 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోని బాపునగర్ లో రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించిన హనుమాన్ యూత్ భవనంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రెండవ అంతస్తు గదిని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం ఏర్పాటుచేసిన శ్రీ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ స్వామి,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,ప్రభాకర్ స్వామి,రవీందర్,కృష్ణ ,శంకర్ రాజ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తన దృష్టికి ఏ చిన్న ప్రజా సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తా

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,నవంబర్ 15 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. దీనిపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా మాధవ హిల్స్ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని,అదేవిధంగా మాధవ హిల్స్ లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు శ్రీనివాస్,వెంకటేష్,రమేష్,చందు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు



**నూజివీడు, నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు పట్టణ పరిధిలోని ఎస్ఆర్ఆర్ జడ్పీ హైస్కూల్ ఆవరణంలో ఉన్న జిల్లా ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శనను ఎస్ ఆర్ ఆర్ బాయ్స్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పుష్పలత మాట్లాడుతూ ఆండ్రాయిడ్ ఫోన్, టీవీ, కంప్యూటర్, ట్యాబ్ ల మాయాజాలంలో విద్యార్థి లోకం సతమతం కాకూడదన్నారు. నేటి విద్యార్థులు క్రీడామైదానాలలో పాటలు కొనసాగిస్తూ దేహదారుఢ్యం, మానసిక సైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆన్లైన్ గేమ్ లతో బుద్ధి మందగించడంతోపాటు, ధన, ఇతర రూపాలలో అపారమైన నష్టాన్ని చవిచూడవలసి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థి నిత్య చదువుగా కొనసాగాలన్నారు. ప్రపంచ జ్ఞానం, విజ్ఞానం పొందాలంటే నిత్యం గ్రంథాలయాలకు వచ్చి జాతీయ సంపదగా ఉన్న గ్రంథాలను చదవాలన్నారు. గ్రంథాలయాలలో పుస్తక పఠనం ద్వారా ఎందరో మహానుభావులు తమ జీవితాలను బంగారు బాటలుగా మలుచుకున్న ఘటనలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బీహెచ్ శ్రీనివాస్, సిబ్బంది యశ్వంత్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈయమని శేషయ్య, కవి శిఖ ఆకాష్, రిటైర్డ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో చందక రాజా రామ్మోహనరావు, పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీకి వరంగా మారిన బీహార్ విజయం..!

బీహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి భారీ విజయం దక్కించుకుం ది. మొత్తం 243 స్థానాలకు గాను 208 స్థానాల్లో విజయం దక్కించుకుంది. అయితే.. ఈవిజయానికి ఏపీకి మధ్య లింకు ఉందా? అంటే.. ఉందనే అంటున్నారు పరిశీలకులు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎన్డీయే కూటమిపై గత కొన్నాళ్లుగా నీలినీడలు కమ్ముకున్నాయి. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీహార్ ఘన విజయం ఆ కూటమికి భారీగా కలిసివచ్చింది. ఏపీ విషయానికి వస్తే.. డబుల్ ఇంజన్ సర్కారుతో ఏపీ దూసుకుపోతోందని సీఎం చంద్రబాబు చెబుతు న్నారు. మంత్రి నారా లోకేష్ మరో అడుగు ముందుకు వేసి.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అంటున్నారు. ఈ క్రమంలో డబుల్ ఇంజన్ సర్కారు ఇప్పుడు బీహార్‌లోనూ విజయం దక్కించుకోవడంతో ఏపీలో మరింతగా బీజేపీ-టీడీపీ-జనసేనలు పుంజుకునే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. వచ్చే 2029 నాటికి వీరి మధ్య బంధం మరింత పెరుగుతుందన్న అవకాశం కూడా ఉంటుందని చెబుతున్నారు. బీహార్ విజయాన్ని కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం చేయడానికి వీల్లేదు. దేశవ్యాప్తంగా ఎన్డీయే కూటములు ఉన్న ప్రభుత్వాలకు కూడా అన్వయించినప్పుడు.. ఆయా రాష్ట్రాల్లోని కూటమి ప్రభుత్వాలకు ఈ విజయం మరింత ఆక్సిజన్ అందిస్తుందన్నది పరిశీలకులు చెబుతున్నమాట. ముఖ్యంగా తటస్థ ఆలోచనలు ఉ న్న ఏపీలో బీహార్ ఫలితం మరింతగా కూటమి నేతలను ఒక్కటి అయ్యేలా చేస్తుందని కూడా చెబుతున్నా రు. కూటమిగా ఉంటేనే విజయం అని చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు బీహార్‌లోనూ అదే కూటమి విజయం సాకారం అయిన నేపథ్యంలో వచ్చే ఏపీ ఎన్నికల నాటికి కూడా ఎన్డీయే కూటమి ఇదే విధంగా ముందుకు సాగుతుందన్న అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమికి బీహార్ ప్రజలు కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన నేపథ్యంలో ఏపీలో ఆయా పార్టీలు మరింత పుంజుకుంటాయని కూడా చెబుతున్నారు. "ఇప్పటి వరకు ఎలా ఉన్నా.. ఇక నుంచి మాత్రం కూటమి మరింత బలోపేతం అవుతుంది" అని బీజేపీకి చెందిన కీలక నాయకుడు ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

## బాలికలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించిన సబ్ కలెక్టర్....



**నూజివీడు, నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి )**నూజివీడు పట్టణం లోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ఆవర ణములో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, బహిరంగ విసర్జన లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాలికలకు, మున్సిపల్ వర్కర్లకు బహుమతులు, పరికరాల కిట్స్ అందించారు. అనంతరం 350 మంది విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె పీరయ్య, హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

## టాటా ఇన్నోవేషన్ హబ్ తో కెబిఎన్ ఒప్పందం



**విజయవాడ పశ్చిమ నవంబరు 15:(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థుల్లో సృజనాత్మకను ప్రోత్సహించి, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్), విజయవాడకు చెందిన కాకరపర్తి భావనారాయణ కళాశాల పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. నిధుల ఏర్పాటు, మార్గదర్శకత్వం, ఇంక్యుబేషన్ నెట్‌వర్క్‌లను అందుబాటులోకి తేవడం, హ్యాకథాన్లు, స్టార్టప్ బూట్ క్యాంపుల నిర్వహణ తదితర అంశాల్లో రెండు సంస్థలూ కలిసి పనిచేస్తాయి. ఇంటర్ నుంచి పి.జి స్థాయి వరకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వ్యాపార రంగంలో సమగ్రమైన వ్యవస్థను నిర్మాణ చేసే దిశగా ఆర్ టి ఐ హెచ్, కె.బి.ఎన్ కళాశాల కలిసి పనిచేస్తాయి. ఈ రెండు సంస్థల నిర్మాణాత్మకమైన భాగస్వామ్యం ఇన్నోవేషన్ ఆధారిత ఆంధ్రప్రదేశ్ దిశగా తీసుకున్న కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## పర హితమే కోరును



ప్రవహించే యేరులు
ప్రకాశించే తారలు
పర హితమే కోరును
ప్రేమించే మనసులు
వికసించే పూవులు
ఉదయించే నగవులు
పర హితమే కోరును
విహరించే ఖగములు
సాయపడే చేతులు
శుద్ధమైన తలపులు
పర హితమే కోరును
ఆదరించు పలుకులు
ఎగబ్రాకే తీగలు
చెరువులోని జలములు
పర హితమే కోరును
పొలంలోని పైరులు

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

# పోరాట యోధుడు బిర్సా ముండా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- గిరిజనుల అభివృద్ధికి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ ఎ.కొండూరులో స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు
- ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎమ్.ఫణి దూర్జటి వెల్లడి
- ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో బిర్సా ముండా జయంతి కార్యక్రమం






**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గిరిజనుల అభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ ఎ.కొండూరులో ఒక సిల్క్ డెవలప్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎమ్.ఫణి దూర్జటి తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుడు, ఆదివాసుల ఆరాధ్య దైవం,ఆత్మ గౌరవ పతాకమైన బిర్సా ముండా జయంతి కార్యక్రమం ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, నేషనల్ కమీషన్ మెంబర్ మాదిగాని గురునాథం అధ్యక్షత వహించగా, ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎమ్.ఫణి దూర్జటి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ముందుగా బిర్సా ముండా చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎమ్.ఫణి దూర్జటి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం తమ శాఖ ఎప్పుడు ముందు వుంటుందన్నారు. గిరిజనులు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అందించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జన జాతీయ గౌరవ దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా బిర్సా ముండా జయంతి కార్యక్రమం ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో నిర్వహించుకోవటం ఆనందంగా వుందన్నారు. అనంతరం మాదిగాని గురునాథం మాట్లాడుతూ బిర్సా ముండా తాను చదువుకునే రోజుల్లోనే ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమాన్ని నడిపి వారికి ఆరాధ్యదైవంగా మారాడని, ఆయన పోరాట యోధుడంటూ కొనియాడారు. బిర్సా ముండా ఒక వర్గానికి మాత్రమే సొంతం కాదని జాతీయ సంపద అన్నారు. అలాగే బిర్సా ముండా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విధానాన్ని తెలియపర్చటంతోపాటు బ్రిటీష్ పాలకుల అధిక పన్నుల పై ఎదురు తిరిగిన ధీరుడు బిర్సా ముండా అని చెప్పారు. బిర్సా ముండా ఆదీవాసులల్లో తీసుకువస్తున్న ఐక్యమత్యం చూసి బ్రిటీష్ పాలకులు ఆయన్ను అరెస్ట్ చేసి విషప్రయోగంతో హతమర్చారని తెలిపారు. పాతికేళ్లయిన రాకముందే బ్రిటీష్ పాలకులపై పడికిలి బిగించిన బిర్సా ముండా ధైర్య సాహసాల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 15వ తేదీని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించటం జరిగిందన్నారు. దీంతో బిర్సా ముండా లాంటి ఎంతో మంది గిరిజన వీరుల గాథలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. జనజాతీయ గౌరవ దివస్ వల్ల ప్రాచుర్యంలో లేని గిరిజన చరిత్రికు ప్రాధాన్యత లభించిందన్నారు. గిరిజన విద్యా వేత్త డాక్టర్ జ్యోతిరావ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల్లో హైయర్ ఎడ్యుకేషన్ శాతం చాలా వుందన్నారు. పదవ తరగతి, ఇంటర్ వరకు చదివిన తర్వాత పై చదువులు కొనసాగించటం లేదని, ప్రభుత్వం, అధికారులు ఈ అంశంపై దృష్టి పెట్టి గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. బిర్సా ముండా విద్య నేర్చుకోవటం చాలా కష్టపడ్డారని, ఆయన స్ఫూర్తి తో గిరిజన విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, డి.బి.ఆర్.సి రీజనల్ కో-ఆర్డినేటర్ రమాదేవి, కోస్తాంధ్ర సమితి ప్రెసిడెంట్ సర్వేపల్లి సుదర్శనం, ట్రైబల్ జె.ఎ.సి కో-ఆర్డినేటర్ తిమ్మసత్తి నాగేశ్వరరావు, టిడిపి ట్రైబల్ నాయకులు రవినాయక్, నవజీవన్ సేవా సమితి ఫౌండర్ అంతయ్య, నవజీవన్ సేవా సమితి కార్యదర్శి వసంత, టిడిపి నాయకులుసోలంకి రాజు, జగన్ మోహన్ రావు, ఫైజాన్, అబిద్ హుస్సెన్,కొట్టేటి హనుమంతురావు, పామర్తి కిషోర్ బాబు లతో పాటు గిరిజన నాయకులు, గిరిజన వాసులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రత మన ఆరోగ్యానికి.... సామాజిక శుభ్రత మన సమాజ అభివృద్ధికి







**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వ్యక్తిగత శుభ్రత మన ఆరోగ్యానికి.... సామాజిక శుభ్రత మన సమాజ అభివృద్ధికి కచ్చితంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఉదయం వాంబే కాలనీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని, ముఖ్యంగా ఆహారం సేవించే ముందు, మలమూత్రానికి వెళ్లిన తర్వాత సబ్బుతో చేతి అన్ని వేళ్ళు, చేతిలో ఉన్న గీతలు తో సహా హానికరమైన క్రిములు తొలగించేందుకు కడగాలని, అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ప్రజలకు ఉపయోగపడే అంశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు చేస్తున్నారని, ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత పై చేస్తున్నారని, నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రజలకు అందరికీ కేవలం వ్యక్తిగత శుభ్రతలో అవగాహన కల్పించడమే కాకుండా సామాజిక పరిశుభ్రత లో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులకు, మహిళలకు చేతులు కడిగే విధానాన్ని డాక్టర్లచేత ప్రత్యేకంగా చూపించడమే కాకుండా పిల్లల చేత చేయించారు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటి, వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత కొరకు ప్రజలకు చాటి చెప్పేలా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంచి దుర్గ, జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె. అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ బాబు శ్రీనివాసన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా "సుజనా ఫౌండేషన్ "ఉచిత వైద్య శిబిరాలు ..

### పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో....






**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి "సుజనా ఫౌండేషన్ "ద్వారా పశ్చిమలో విడతల వారిగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు.. "సుజనా ఫౌండేషన్" ,రౌండ్ టేబుల్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో శనివారం, భవానిపురం, గుప్తా సెంటర్ షాది ఖానా లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,39 వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ,39 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కే శివ శర్మ, రౌండ్ టేబుల్ ఇండియా చైర్మన్ కాట్రగడ్డ మోహన్, రౌండ్ టేబుల్ ఇండియా లేడీస్ సర్కిల్ చైర్మన్ అలేఖ్య కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.. ఈ వైద్య శిబిరంలో జనరల్ చెకప్, ఆర్థోపెడిక్ , డెంటల్, గైనకాలజీ , గుండె, నెఫ్రాలజీ, క్యాన్సర్ స్క్రీనింగ్, కంటి వైద్య పరీక్షలు,ఆప్తమాలజీ వంటి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.. మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 500 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు స్వయం సహాయక సంఘాల మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీజేపీ కార్పొరేటర్ నరేంద్ర రాఘవ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి సమాజ ఆరోగ్య పరిరక్షణ, ప్రజారోగ్యమే లక్ష్యంగా సుజనా ఫౌండేషన్ చొరవతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఆర్థిక స్తోమత లేని పేదలకు ఉచిత వైద్య సేవలు ఎంతోగానో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక మాట్లాడుతూ సుజనా ఫౌండేషన్ , రౌండ్ టేబుల్ ఇండియా వారు పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం సంతోషకరమన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించామని తెలిపారు.. ముందస్తు రోగ నిర్ధారణ ద్వారా క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చని ఎనికేపాడు లోని ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ లో యాభై శాతం రాయితీతో కూడిన వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు స్వయం సహాయక సంఘాల మహిళలు, పశ్చిమ ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సుజనా ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ శిబిరంలో ఆంధ్ర హాస్పిటల్ అడ్మిన్ డైరెక్టర్ కామినేని అచ్యుత బాబు, ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, బెస్ట్ హాస్పిటల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ బీ శ్రీతేజ, బెస్ట్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ సంతోష్,శంకర నేత్ర వైద్యశాల గ్లోకోమా స్పెషలిస్ట్ డాక్టర్ సిద్ధార్థ అశ్విని, క్యాంప్ ఆర్గనైజర్ అమర్ల పూడి రవికాంత్, గార్లపాటి అడ్వాన్స్ డెంటల్ క్లినిక్ డాక్టర్ నితీష్ గార్లపాటి, పిళ్ళైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ సత్య ప్రశాంత్ , బెస్ట్ సూపర్ స్పెషాలిటీ డాక్టర్ పూజిత ఈ వైద్య శిబిరంలో తమ సేవలు అందించారు.. కూటమి నేతలు కందవెల్లి సాంబశివరావు, నక్కా కృష్ణ, రౌండ్ టేబుల్ ఇండియా మెంబర్స్ డాక్టర్ ఆదిత్య, రోణిన్ , మౌనీ , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు హైమావతి, నర్మదా తదితరులు పాల్గొన్నారు..

## షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. షేక్ రాజా హాస్పిటల్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా అధికారి డాక్టర్ మాధవి విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయటం చేయకూడదు మరియు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనమని డాక్టరు సారమ్మ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## 35 సం. దాటిన స్వయం సహాయక బృందాల మహిళలకు ఉచిత వైద్య మరియు క్యాన్సర్ పరీక్షలు








**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలోని సర్కిల్-3 పరిధిలో పటమట హైస్కూల్ రోడ్ వద్ద ఉన్న కనకమేడల రవీంద్ర కుమార్ కళ్యాణ మండపంలో సఖి సురక్ష కార్యక్రమమును విజయవాడ నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ శాఖ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్కిల్ టు పరిధిలో ఐ వి ప్యాలెస్ లో నిర్వహించారు, ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో ప్రభుత్వం స్వయం సహాయక బృందాలలో 35 సంవత్సరాలు దాటిన మహిళల కోసం సమగ్ర హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ, అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్ హెచ్ జీ సభ్యులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 15 నుండి 20 వరకు ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఈ హెల్త్ క్యాంపులు కొనసాగనున్నాయని, ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా థైరాయిడ్, హిమోగ్లోబిన్, మూడు రకాల క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ సురేంద్ర , సి డి ఓ లు ఉమామహేశ్వరి, జగదీశ్వరి, టీ ఈ సుజాత, 11వ డివిజన్ తెదేపా అధ్యక్షులు ఎన్ రాజేష్ , సి ఓ లు, ఆర్ పి లు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహించిన కృష్ణా మిల్క్ యూనియన్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ అధ్వర్యంలో శనివారం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం భాగంగా, కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆదేశాల మేరకు, శనివారం యూనియన్ పరిధిలోని వివిధ పాల సేకరణ కేంద్రాల వద్ద పాడి రైతులకు గోడ పత్రికలు ద్వారా కృష్ణా మిల్క్ యూనియన్ సిబ్బంది, గ్రామ పరిశుభ్రత ప్రాధాన్యం గురించి సవివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన, మూత్రవిసర్జన చేయకుండా ఉండాలని, అటువంటి అలవాట్లు గ్రామాల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని రైతులకు వివరించారు. టాయిలెట్స ను వినియోగించడం, గ్రామాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామస్థుడి బాధ్యతగా యూనియన్ సిబ్బంది పిలుపునిచ్చారు.

## గాంధీ మహాత్ముని విగ్రహం పునర్నిర్మాణ ఆవిష్కరణ



**చేజర్ల నవంబర్ 15 (వార్తాప్రభ)** చేజర్ల బస్టాండ్ సెంటర్ లోని గాంధీ విగ్రహంని రీ ఓపెనింగ్ సందర్భంగా నిర్మాణ కర్త దేవతి సుబ్బారావుని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సెక్రెటరీ రావి పెంచల్ రెడ్డి మాజీ సర్పంచ్ రావి లక్ష్మి నర్సారెడ్డి తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ సిరాజుద్దీన్ సొసైటీ చైర్మన్ బూదల్ల వీర రాఘవ రెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడీ శ్రీనివాసరావు సుధాకర్ దేవత రమేష్ అమర్తలూరు ప్రభాకర్ రావు శివపురం సత్య మరియు తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొని గాంధీ మహాత్మునికి విగ్రహం రీ ఓపెనింగ్ సందర్భంగా పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగినది.

# "మధుమేహం నియంత్రణకు కొత్తగా వస్తున్న మందులతో అద్భుత ఫలితాలు "

డాక్టర్ కొంగర శ్రీకాంత్, ఎండోక్రైనాలజిస్ట్

**గుంటూరు టౌన్ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైద్య రంగంలో నిర్విరామంగా జరిగే పరిశోధనలలో ఇతర వ్యాధులతోపాటు మధుమేహం నియంత్రణ, నిరోధంకు అనేక కొత్త మందులు మనదేశంలోనూ అందుబాటులోకి వస్తున్నాయని ,మరికొన్ని మందులు పరిశోధనా ఫలితాలను బట్టి త్వరలో అందుబాటులోకి రానున్నాయని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కొంగర శ్రీకాంత్ అన్నారు .శుక్రవారం సాయంత్రం "ప్రపంచ మధుమేహం నిరోధక మాసం" సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్లో "మధుమేహం నియంత్రణలో నూతన మందుల ఆవిష్కరణ– లాభనష్టాలు " అనే అంశంపై వైద్యులకు నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహం నియంత్రణలో ఇటీవల మార్కెట్లోకి ప్రవేశపెట్టిన జీఎల్ పి, డ్యూయల్ ,ట్రిపుల్ అనలాగ్స్ వంటి మందులు మధుమేహ బాధితులలో అద్భుత ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఈ మందులు మధుమేహం నియంత్రణలో ఉంచటంతో పాటు, ఊబకాయం తగ్గించడంలోనూ, అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడం ,గుండె రక్తనాళాల జబ్బులను నియంత్రించడం, రక్తంలో క్రొవ్వు శాతం



తగ్గించటం ,కాలేయ పరిరక్షణలోను,రక్తంలో షుగర్ శాతం అధికంగాఉండటం వల్ల వచ్చే ఇన్ ఫ్లమేషన్ తగ్గించడంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ మందుల వల్ల బేరియాటిక్ సర్జరీలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే ఈ మందులు అందరిలో ఒకే విధంగా పనిచేస్తాయని చెప్పలేమన్నారు. ఆయా వ్యక్తుల శరీర అవయవాల పనితీరు, తత్వాన్ని బట్టి ఒక్కొక్కరిలో ఒక్కొక్క విధంగా పనిచేస్తాయన్నారు. అయితే అధిక శాతం మందిలో ఇవి చాలా బాగా పనిచేస్తున్నాయన్నారు. ఈ మందులు కాస్త ఖరీదుగా ఉండటం వల్ల సామాన్య ప్రజలకు అందుబాటులోనికి రావడానికి కొంత సమయం పట్టవచ్చును అన్నారు. నేడు మధుమేహంపై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని నూతనంగా ఎన్నో మందులు అందుబాటులోకి వస్తున్నాయని, ఆ విషయాలను కూడా ఎప్పటికప్పుడు ఏ స్పెషలిస్ట్ వైద్యులైన తెలుసుకొని ఉండాలన్నారు. అందువల్ల ఆ యా విభాగాలలో మంచి చికిత్స విధానాలను అవలంభించగలుగుతారన్నారు . సభాధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ మాట్లాడుతూ వైద్యులు మధుమేహ బాధితులకు చికిత్స చేయడంతో పాటు ,మధుమేహ నిరోధక చర్యల పట్ల ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించాలని కోరారు .గుంటూరు ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి .సాయికృష్ణ మాట్లాడుతూ వైద్యులలో వ్యాధుల చికిత్సల పరంగాను ,సమాజంలో మధుమేహ నిరోధమే లక్ష్యంగా ఐఎంఏ గుంటూరు శాఖ కృషి చేస్తుందన్నారు. అటు ప్రజలు ,ఇటు వైద్యులు ఐఎంఏ గుంటూరు శాఖ సేవల్ని వినియోగించుకోవాలని కోరారు .సమావేశము అనంతరం పలువురు వైద్యులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు డాక్టర్ శ్రీకాంత్ సమాధానాలు ఇచ్చారు. ఐఎంఏ గుంటూరు శాఖ కార్యవర్గం డాక్టర్ శ్రీకాంత్ ను ప్రశంసా పత్రంతో సన్మానించింది. సమావేశంలో ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ మోపర్తి శివప్రసాద్, సీనియర్ వైద్యులు డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు ,డాక్టర్ డి.వి.మాధవరావు ,డాక్టర్ జి. బాబురావు డాక్టర్ డి. అమరలింగేశ్వరరావు ,వివిధ విభాగాల స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు పాల్గొన్నారు .

## నేడే అయ్యప్ప స్వామి దేవస్థానం లో దారపనేని అన్నదాన కార్యక్రమం



**కనిగిరి నవంబర్ 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల కేంద్రమైన పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు శాశ్విత అన్నదానం కార్యక్రమంలో భాగంగా కనిగిరి వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, గోవింద స్వాములు, శివ స్వాములు, మాలలు ధరించిన స్వాములు అన్నదానానికి విచ్చేయవలసిందిగా దేవస్థానం కమిటీ సభ్యులు గుత్తి రాజా , బైరెడ్డి జయరామి రెడ్డి, కావిటి సుబ్బయ్య, ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా దేవస్థానం కమిటీ సభ్యులు మాట్లాడుతూ దారపనేని చంద్రశేఖర్ తన వంతు దేవస్థానము కు ఎంతో సహాయ సహకారాలు అందజేశారు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్యాంపస్ నుండి కెరీర్ కెయూ లో ప్లేస్మెంట్ డ్రైవ్.




**మచిలీపట్నం నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయం లో శనివారం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. క్యాంపస్ టూ కెరీర్ పేరుతో గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ బెంగళూరు ఆధ్వర్యములో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ ఎంపిక, శిక్షణ, ఉపాధి లక్ష్యం తో గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల సద్వియోగం చేసుకోవాలన్నారు. ఇంజనీరింగ్, బి ఫార్మసీ కళాశాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య వైకె సుందర కృష్ణ, గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ ఎండి నరేంద్ర రెడ్డి, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ లు త్రివేణి, సంజీవ్, ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓసీ అందజేత..

**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ఎల్ ఓసీ ను 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు .40 వ డివిజన్, కరకట్ట ప్రాంతానికి చెందిన పీ జంషిత్ ఖాన్( 63) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడుతనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పీ వీ చిన సుబ్బయ్య ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు .. మంజూరైన రూ 6 లక్షల ఎ .ల్. ఓ .సీ ను బాధితుడి కుమారుడు ఇమ్రాన్ కు అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓసీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కుబాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మంగళపురి మహేష్, గడ్డిపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు..



# సి సేఫ్ ద్వారా గర్భిణీ మహిళలలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి- డాక్టర్ ఆశాలత.

**మచిలీపట్నం నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం జిల్లా సర్వజన ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ విభాగంలో సిజేరియన్ సేఫ్ కార్యక్రమంను శనివారం మచిలీపట్నం సర్వజన ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్వజన ఆస్పత్రి సూపరిండెంట్ ఆశాలత ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్ హామ్ కు చెందిన వైద్యులు, ఆంధ్రప్రదేశ్ కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సిబ్బంది, మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి గైనకాలజిస్ట్ వైద్యులకు ,సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ సమయంలో మహిళలకు శస్త్ర చికిత్సలను తగ్గించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, (సేఫ్... సిజరిన్స్ ) ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం సీ... సేఫ్ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ విభాగం వైద్యులకు సి సేఫ్... నాలుగు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమం. గర్భిణీ మహిళల ప్రసవానికి సంబంధించిన నూతన పరికరాల ఉపయోగించే విధానంను తెలియజేసిన యూనిసెఫ్, బర్మింగ్ హామ్ యూనివర్సిటీ వైద్యులు.... ప్రసవం సమయంలో అడ్డం తిరిగిన బేబీను వ్యాక్యూమ్ పరికరాన్ని ఉపయోగించి ప్రసవం చేయడం పై వైద్యులు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ యుగంధర్, యూనివర్సిటీ ఆఫ్ బర్బింగ్ హామ్ వైద్యులు సోహ, ఇంద్రజిత్ , కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సీ సెట్ టీం లీడ్ సభ్యులు నాగేంద్ర, రీసెర్చ్ అసిస్టెంట్స్ కావ్య ,పింకీ రంజిత, శిరీష సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్లు శ్రీనివాస్, నాయక్, లీలా ప్రసాద్, డి ఎస్ ఎస్ ప్రసాద్, ఆస్పత్రి ఆర్ఎంఓ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి.

- కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ.
- ఉద్యోగులతో కలిసి పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్.
- సైకిల్ పై నిధులకు హాజరైన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తమ పరిసరాలను శుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంచుకున్న పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ క్రమంలో ఆయన జిల్లా ఖజానాధికారి కార్యాలయ భవనాల స్థితిగతులు పరిశీలించారు. పనికిరాని పాత కంప్యూటర్లు, పేపర్లు, ఇతర అనవసర వస్తువులను తొలగించి కార్యాలయాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత (పర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజీన్) అనే ఇతివృత్తంతో ఈ నెలకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి, వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పద్ధతులు స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం వంటివి ప్రోత్సహించడం, అదేవిధంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రం చేసే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా క్రితం



సారి పశుసంవర్ధక శాఖ కార్యాలయం, ప్రస్తుతం కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలు శుభ్రం చేసుకుంటూ లక్ష్యం చేరుకునే విధంగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి శనివారం నాడు నడక లేదా సైకిల్పై రావాలని ఉద్యోగులకు సూచించడం జరిగిందని, దీనివల్ల వ్యక్తిగత ఆరోగ్య ప్రయోజనం చేకూరడంతో పాటు వాయు శబ్ద కాలుష్య నివారణతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వారవుతారని, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారణకు తమ వంతు కృషి చేయాలని, ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా డిమాండ్ ను తగ్గుతుందని తద్వారా ఉత్పత్తి ఆగిపోయి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి రావడం మినహాయించి ఆంధ్ర రాష్ట్రంలో ప్లాస్టిక్ బ్యాగుల ఉత్పత్తి నిలిచిపోయిన అంశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**కార్యాలయ విధులకు సైకిల్ పై హాజరైన జిల్లా కలెక్టర్..**శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ యధావిధిగా సైకిల్పై కార్యాలయ విధులకు హాజరై ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, జీ రమేష్, విద్య, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు పివిజే రామారావు, జె జ్యోతి, ఎన్ పద్మావతి తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపల్లి బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి కృషి

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

కొండపల్లిలో బాలికల హైస్కూలును ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం, నవంబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆయన శనివారం కొండపల్లిలో బాలికల హైస్కూలును ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం హైస్కూలులో క్రీడా మైదానాన్ని పరిశీలించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదానాన్ని ప్రారంభించిన బైరెడ్డి, దారపనేని





**కనిగిరి నవంబర్ 15 వార్తా ప్రభ ప్రతినిది** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న హరిహరపుత్ర శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రతి సంవత్సరం నవంబర్ 15వ తేదీ నుండి జనవరి 15వ తేదీ వరకు ఉచిత అన్నదాన కార్యక్రమం అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న సందర్భంగా పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, ధర్మపత్ని శ్రీమతి విజయలక్ష్మి, మోపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు ధర్మపత్ని శ్రీమతి ప్రమీల వారి ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప మాల భక్తులకు, ఆంజనేయ స్వామి మాల భక్తులకు, భవాని మాల భక్తులకు, వెంకటేశ్వర స్వామి మాల భక్తులకు అన్నదాన కార్యక్రమం బైరెడ్డి, దారపనేని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజ, కావిటి వెంకటసుబ్బయ్యలు, రాచూరి సురేష్, ఓగూరి నరసింహారావు, రోశయ్య స్వామి, గోగినేని వెంకటేశ్వర్లు, తిరివీధి హజరత్, దారపనేని నరసింహనాయుడు, యరశింగు రాయుడు, కావిటి నాగేశ్వరరావు దంపతులు, జాజం హరికృష్ణ, అయ్యప్ప స్వామి భక్తులు భారీ సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గిరిజన హక్కుల కోసం పోరాడిన ఆదివాసీ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిర్సా ముండా బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటు నడిపాడని, జల్, జంగిల్, జమీన్' (నీరు, అడవి, భూమి) నినాదంతో ఆదివాసీలను ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాడాడని, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు ఫణి ధూర్జటి, జీ రమేష్, విద్య, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు పివిజె రామారావు, జె జ్యోతి, ఎన్ పద్మావతి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనుమతి లేనిదే భవనం నిర్మిస్తే తగిన చర్యలు తప్పవు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలోఅనుమతి లేనిదే భవనం నిర్మించరాదని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ అన్నారు. శనివారం ఉదయం చీఫ్ సిటీ ప్లానర్ ఆదేశాల మేరకు, కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అనధికార నిర్మాణాలపై చర్యలు చేపట్టడం జరుగుతున్నది, ఈ ప్రక్రియలో గవర్నర్పేట లో ఉన్న అనధికార కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సందర్భంలో చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని, వి ఎమ్ సి టౌన్ ప్లానింగ్ బృందం నిరంతర పరిశీలన చేపట్టి, అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమం కొనసాగిస్తోందిని, కావున నగర ప్రజలు తమ నిర్మాణాలు అనుమతులతోనే చేపట్టవలెనని, లేనిపక్షంలో విధినిర్వహణ చర్యలు తప్పవని తెలిపారు.


## బిర్సాముండాకు ఘన నివాళులు...



**గుడ్లవల్లేరు:నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. శనివారం ఆయన 150వ జయంతిని పురస్కరించుకుని ఆ జానపద వీరుని స్వాతంత్ర్య పోరాట పటిమను వివరిస్తూ రూపొందించిన శ్రవణ సందేశంతో బిర్సా భగవాన్కు సైతం నివాళి తెలిపారు. జన జాతీయ గౌరవదినోత్సవ శుభాకాంక్షలు కూడా సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు

# కార్యకర్తలకు పార్టీ పట్ల వ్యతిరేకత

(సి. రాజారెడ్డి, సీనియర్ పాత్రికేయులు,కడప)



టిడిపి అంటే కార్యకర్తల పార్టీ. ఆ పార్టీ గెలుపులోనూ, ఓటమిలోనూ వారి భాగస్వామ్యం భారీగానే ఉంటుంది. వాళ్లకు కోపం వస్తే..అలుగుతారని ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడే ఇటీవల కాలంలో వ్యాఖ్యానించారు. అది చాలా వరకూ నిజమే. అయితే..ఇటీవల కాలంలో..ఆ పార్టీ కార్యకర్తలు తమ అధినేత, ఆయన కుమారుడి వ్యవహారశైలిపై తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. ముఖ్యంగా సోషల్‌మీడియాలో పార్టీ సానుభూతిపరులు అని చెప్పుకునేవారు ప్రతిపక్షంకన్నా ఘోరంగా విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తమను పట్టించుకోవడం లేదని, తండ్రీ కొడుకులు పెట్టుబడులు, ఐటి, బీటీ, డేటా సెంటర్లు..అంటూ..నేల విడిచి సాము చేస్తున్నారని, తమ గోడు ఆలకించడం లేదని, పార్టీ, ప్రభుత్వం తాము ఆశించిన విధంగా పనిచేయడం లేదని, ఎన్నికలకు ముందు తమను వాడుకుని ఇప్పుడు కరివేపాకులా తీసి పారేస్తున్నారని సోషల్‌మీడియా వేదికగా ధ్వజమెత్తుతున్నారు. వాళ్లు అలా ధ్వజమెత్తడానికి ప్రధాన కారణం.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో తమను వేధించిన వైకాపా నాయకులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోకపోవడం. ఒకవేళ తీసుకున్నా వారిని వెంటనే వదిలేయడం. ప్రధానంగా వేధించిన పెద్ద పెద్ద నాయకులను వదిలేసి, చిన్నా చితకా నేతలను అరెస్టు చయడం..వారికి సంతృప్తి ఇవ్వలేదు. ఎటువంటి తప్పుచేయని తమ అధినేత చంద్రబాబునాయుడిని అరెస్టు చేయించిన జగన్మోహన్‌రెడ్డిని ఆయన ఎన్నో అవినీతిపనులు చేసినా..ఎందుకు అరెస్టు చేయలేదనే ప్రశ్న వారిని తొలిచేస్తోంది. అదే సమయంలో..అధికారంలోకి వచ్చిన వెంటనే భర్తీ చేస్తామన్న నామినేటెడ్ పదవులు పంపకం చేయకపోవడం, పార్టీ కోసం పనిచేసిన వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ఒకవేళ ఇచ్చినా..అరకొరగా ఇవ్వడం.. వైకాపా ప్రభుత్వంలో పెత్తనం చెలాయించిన అధికారులే ఇక్కడా పెత్తనం చేయడం, గతంలో పార్టీ సానుభూతిపరులు అంటూ..తీసేసిన సామాజిక పెన్షన్లు పునఃరుద్ధరించకపోవడం, కార్యకర్తలకు విలువ ఇవ్వకపోవడంతో పాటు వారు ఆశించిన స్థాయిలో ప్రభుత్వం నడవకపోవడం వంటివి వారి అసంతృప్తికి ప్రధాన కారణం. వైకాపా నాయకులతో పైస్థాయి నాయకులు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు కూడా వారిని తీవ్రస్థాయిలో బాధిస్తున్నాయి. దీంతో..వారంతా తమ అసంతృప్తి బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే వచ్చే ఎన్నికల్లో పార్టీ కోసం వీరెవరూ కష్టపడరని, పార్టీ గెలుపుకోసం పనిచేయరనే అభిప్రాయాలు పార్టీలో వ్యక్తం అవుతున్నాయి. పార్టీ గెలుపుకోసం త్యాగాలు చేసిన వారిని పట్టించుకోకపోతే..పార్టీ ఏమవుతుందోనన్న భయాలు కూడా ఆవరించాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఎందుకో ఇప్పుడు హఠాత్తుగా పార్టీ పెద్దలు కార్యకర్తల గోడు వింటున్నారు. వారిని కలవడానికి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్‌లు ఆసక్తిచూపిస్తున్నారు. ఇటీవల కాలంలో వీరిద్దరూ పదే పదే రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వస్తున్నారు. ఒకరు మార్చి ఒకరు కార్యాలయానికి వచ్చి కార్యకర్తల గోడు వింటున్నారు. అదే సమయంలో..రాష్ట్ర వ్యాప్తంగా..ఎమ్మెల్యేలు, మంత్రులూ కార్యకర్తలను పట్టించుకోవాలని, అలా పట్టించుకోకపోతో ఊరుకునేది లేదని గట్టిగా హెచ్చరించారు. అంతేనా..లోకేష్ వివిధ జిల్లాల్లో కార్యకర్తలను నేరుగా కలుస్తున్నారు. హఠాత్తుగా వీళ్లు ఇలా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తుండడంతో..తెరవెనుక ఏమి జరిగిందో..తెలియడం లేదు. వాస్తవానికి మిగతా రాజకీయపార్టీలకు తెలుగుదేశం పార్టీ విరుద్ధం. ఆ పార్టీ తమ పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు అనేక రకాలుగా అండగా ఉంటుంది. అయితే..ఇటీవల కాలంలో..వాటిన్నటి కన్నా..తమను వేధించిన వైకాపా నాయకులపై చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో వైకాపా కాలంలో పనిచేసిన అధికారులను తొలగించాలని వారు బలంగా కోరుకున్నారు. అయితే..అవేవీ పెద్దగా జరకపోవడంతో వారి అసంతృప్తి రోజు రోజుకు పెరిగిపోయింది. తాము వస్తే..రపా రపా చేస్తామని వైకాపా వాళ్లు బెదిరింపులకు దిగడం, అటువంటివారిని తాము అధికారంలో ఉండి కూడా ఏమీ చేయలేకపోతున్నామనే భావన కార్యకర్తల్లో ఉంది. ఇప్పుడే ఇలా ఉంటే..ఒకవేళ జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే..తమ పరిస్థితి ఏమిటి..? అనే భావనతో వైకాపా వాళ్లను అణిచేయాలని వారు కోరుకుంటున్నారు. అలా చేయడం అయ్యే పనికాదు. అయితే..గతంలో కన్నా..ఇప్పుడు టిడిపి పెద్దలు వైకాపా నాయకులపై, కార్యకర్తలపై గట్టిగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో వచ్చిన ఈ మార్పుపై పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే..ఇంత కన్నా ఎక్కువ చేయాలని, అధినేత, ఆయన కుమారుడు తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటుండంతో..వారిద్దరు వారి కోరికను మన్నించారు. మొత్తం మీద..ఇటీవల కాలంలో..వారిద్దరూ పార్టీకి ప్రాధాన్యత ఇవ్వడంతో..కార్యకర్తలు, సానుభూతిపరులు శాంతించే అవకాశం ఉంది. మొత్తం మీద..పార్టీలో కింద స్థాయిలో వ్యక్తం అవుతోన్న అసంతృప్తిని తండ్రీకొడుకులు గ్రహించారని, తప్పులు సరిదిద్దుకుంటున్నారనే భావన పార్టీలో వ్యక్తం అవుతోంది. ఇదే రీతిలో వారు పార్టీకి ప్రాధాన్యత ఇస్తే..భవిష్యత్తులో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు మరింత ఉత్సాహంగా పనిచేస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు.

## 16న 'కాపు' సంఘీయుల వన సమారాధన



గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : ఈనెల 16వ తేదీ ఆదివారం కాపు సంఘీయుల వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘ పెద్దలు తెలియజేశారు. స్థానిక ఫ్లై ఓవర్ వద్ద గల సంఘ పెద్దలు పంచకర్ల వెంకట్ కార్యాలయంలో వన సమారాధన కమిటీ పెద్దలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సమారాధన వివరాలను సంఘ పెద్దలు సుంకర గాంధీ తదితర నాయకులు తెలియజేశారు. ధనియాల పేట రైల్వే గేటు వద్ద గల ఓల్డ్ వాసమాంబ రైస్ మిల్లులో వన సమారాధన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటలకు పూజా కార్యక్రమాలతో సమారాధన ప్రారంభం అవుతుందని, అనంతరం మధ్యాహ్నం 12 గం॥లకు సామూహిక వనభోజనాలు ప్రారంభిస్తున్నామన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలు మహిళలకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు గాంధీ తెలియజేశారు. ఈ సమారాధనలో గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన సంఘీయులు పాల్గొనాలని సంఘ పెద్దలు విజ్ఞప్తి చేశారు. సమారాధనలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఆత్మీయులు కూడా పాల్గొంటారని సమావేశంలో నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ పెద్దలు, వన సమారాధన కమిటీ సభ్యులు పంచకర్ల వెంకట్, ఆళ్ల చెన్నకేశవరావు, పొన్నూరు రామకృష్ణ, తోట శివాజీ, సాయన రాజేష్, వెంపల అప్పారావు, దారపురెడ్డి మణిశ్వరరావు, పంజర శ్రీనివాసరావు, గోకరకొండ హరినాథ్, నున్న పూర్ణచంద్రరావు, గోన వెంకట ఫణి కుమార్, ఏలూరు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పీ.లో కూడ బిజేపి బలోపేతం దిశగా కృషి చేస్తాం..

- గుడివాడ అసెంబ్లీ కన్వీనర్ సురేంద్రబాబు
- బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం పట్ల గుడివాడ బిజేపీ నాయకుల సంబరాలు..



గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : బీహార్ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడంతో బిజేపి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ ప్రొఫెసర్ దావులూరి సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని వాసవి చౌక్ వద్ద టపాసులు కాలుస్తూ, జిందాబాద్ బిజెపి, భారత్ మాతాకీ జై అంటూ బిజెపి నేతలు నినాదాలు చేస్తూ వాహనదారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు, ఇతర నాయకులు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ఫలితాలు మోడీ పాలనకు ప్రజలు పట్టం కట్టారన్నారు. ఈ విజయంలో దేశ ప్రజలు మరోసారి అభివృద్ధి, మంచిపాలన మరియు పారదర్శక నాయకత్వానికి మద్దతు తెలిపినట్లు స్పష్టమైందన్నారు. దేశవ్యాప్తముగా బిజేపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల నుండి విశేషమైన ఆదరణ పొందుతున్నాయనీ అన్నారు. ప్రత్యేకంగా బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. విజయంతో ఏ.పీ.లో కూడా బి జే పి బలపడే దిశగా మరింత కృషి చేస్తామని నాయకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), పట్టణ అధ్యక్షుడు ఎం. రామకృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, నందివాడ మండల అధ్యక్షుడు వి రాంప్రసాద్, ఆపార్టీ నాయకులు వి. నవీన్ కుమార్, వి. ఉమాశంకర్, రవి, శ్యామ్, పవన్, జగదీష్, జగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్త డిఆర్బీకి మండలి.. శతజయంతి పురస్కారం



గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : పట్టణానికి చెందిన సాహితీవేత్త తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త, గ్రంథాలయాల ప్రోత్సాహకులు డిఆర్బీ ప్రసాద్‌ని తెలుగు భాషో ద్ధారకుడు, కీర్తిశేషులు మండలి వెంకట కృష్ణారావు గారి గశతజయంతి ఉత్సవాల సందర్భంగా డిఆర్బీని పురస్కారానికి ఎంపిక చేశారు. మచిలీపట్నం జిల్లా గ్రంథాలయంలో డిఆర్బీ పురస్కారాన్ని అందుకోనున్నారు. పురస్కార గ్రహీత డి ఆర్ బి ని డాక్టర్ కొడాలి సోమసుందర్రావు త్రిభాషా కవి హెచ్ ఆర్ చంద్రం వాసవి క్లబ్ నాయకులు గాదె మోహన్ బాబు, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, ఇతర పట్టణ ప్రముఖులు తదితరులు అభినందనలు తెలియ జేశారు.

# జాతి సమైక్యత లక్ష్యంగా నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజల వన సమారాధన

- రాజకీయ పార్టీలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం.
- ఆహ్వానం పలికిన మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి,వాసంశెట్టి సత్యం, శెట్టిబలిజ సంఘ నాయకులు



అమలాపురం,నవంబర్ 15 (వార్తాప్రభ) : శెట్టి బలిజ జాతి సమైక్యత నినాదంతో అమలాపురంలో కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద నేడు అనగా ఆదివారం (16-11-2025) న జరిగే శెట్టిబలిజల 4వ కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, సంఘ పెద్దలు వాసంశెట్టి సత్యం, ఇతర సంఘ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సంఘ నాయకులతో కలిసి మంత్రి సుభాష్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఈ వన సమారాధన నిర్వహిస్తున్నామని, ఇదే మా ఆహ్వానంగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన శెట్టి బలిజ నాయకులు, సంఘీయులు ఆత్మీయ సమ్మేళనంకు హాజరుకావాలని కోరారు. ఏడాదికి ఒకసారి నిర్వహించుకునే ఈ ఆత్మీయ సమ్మేళనానికి శెట్టిబలిజలు కుటుంబ సపరివార సమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. 2022 సంవత్సరంలో నిర్వహించిన వన సమారాధనకు 50 వేల మంది పైగా హాజరుకాగా, 2023 సంవత్సరంలో సుమారు లక్ష కు పైగా, 2024 లో లక్షా 50 వేలకు పైగా హాజరయ్యారన్నారు. ఈ ఏడాది సుమారుగా 2 లక్షలు మంది హాజరు అవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి జాతి సంఘీయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆత్మీయ కలయికకు తెలుగు రెండు రాష్ట్రాల నుంచి సుమారు 300 బస్సులు, పెద్ద ఎత్తున కార్లులో తరలివస్తున్నట్లు చెప్పారు. శెట్టిబలిజ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (SAF) స్థాపించడం జరిగిందన్నారు. అట్టడుగున ఉన్న సంఘాలను ఆదుకునేందుకు మంత్రి సుభాష్ కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించారని, వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ అకౌంట్లో జమ చేస్తామన్నారు. అదే రోజున రక్తదానం నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఆత్మీయ కలయిక జాతిలో ఐకమత్యం, స్నేహం, సాన్నిహిత్యం, ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరంతో ముందుకు సాగేందుకు దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో ఎక్కడ శెట్టిబలిజలు ఉన్న వారిని బీసీలుగా గుర్తించాలని ఆశయంతో మన సమారాధనలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, శాంతియుతంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే బైకుల సైలెన్సర్లు తీసి వాహనాల నడపకూడదని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న పోలీసు అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, రాయుడు సత్య ఋషి, దొంగ శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, చొల్లంగి వెంకటరమణ, మామిడి శెట్టి శివ రామప్రసాద్, పలివల శ్రీనివాస్, వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీను, బొంతు సత్తిబాబు, దంగేటి శ్రీనివాస్, దొమ్మేటి రాధాకృష్ణ, దొంగ సింహాచలం ఆహ్వానంతదితరులు పాల్గొఆహ్వానంని వన సమారాధనకు ఆహ్వానం పలికారు.

## ఉత్సాహంగా బాలల దినోత్సవ వేడుకలు





గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) :శుక్రవారం మధ్యాహ్నం శిరీష స్పెషల్ స్కూల్ (వికలాంగుల) చౌదరి పేట కేటీఆర్ రోడ్ నందు భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ.. వారీ అధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించి చాక్లెట్స్ అండ్ బిస్కట్లు పంపిణీ చెయ్యడం జరిగింది. అలాగే కర్రె నాని (వితరణతో) పుట్టినరోజు సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక, ఆర్థిక కార్యదర్శి ఆర్.వి. ప్రసాద్, సామి రామ్మోహన్ రావు, రూప్ చాంద్ జైన్, మనోజ్ కుమార్ జైన్, ఘంటా చైతన్య, పి సురేష్, కర్రె నాని మిత్రులు విచ్చేసి ఈకార్యక్రమని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

**వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో.. :** బాలల దినోత్సవం పురస్కరించుకొని చాచా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఓల్డ్ టౌన్ 2 స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటల కార్యక్రమాలను నిర్వహించి చాక్లెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకటప్రసాద్, కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, నేత్రదాన ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు పాల్గొన్నారు.

## గ్రంథ పఠనం ద్వారా జ్ఞానం లభిస్తుంది -ఎల్.బాలు



మైలవరం,నవంబర్ 15 (వార్తాప్రభ) : గ్రంథ పఠనం ద్వారా జ్ఞానం లభిస్తుందనీ, ఇది మానసిక అభివృద్ధికి దోహదం చేస్తుందని మైలవరం మండల విద్యాశాఖ అధికారి-2 ఎల్. బాలు నాయక్ అన్నారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం పుస్తక ప్రదర్శనను బాలు ప్రారంభించారు. గ్రంథాలయాలలో అనేక రకాల పుస్తకాలు ఉంటాయని, వీటిని చదవడం వల్ల వివిధ రంగాలలో అవగాహన పెరుగుతుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంధాల అధికారి నాగరాజు, అహ్మద్ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమవరప్పాడు గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం

-పశుపోషకులకు ఉచితంగా మందులు, ఇంజక్షన్లు పంపిణీ





జి.కొండూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా శతవర్ష జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని సీతారామపురం శ్రీ సత్య సాయి బాబా ట్రస్టు పూర్వ దత్తత గ్రామం జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామ శివారు భీమవరప్పాడు గ్రామంలో ట్రస్ట్ ద్వారా శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని వెలగలేరు పశువైద్య ఆధికారి డి.హరీష్ ప్రారంభించారు. అనంతరం పశువైద్యాధికారి హరీష్ పశువులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి పశుపోషకులకు, మూగజీవాల పెంపకందారులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 38 పశువు లకు వైద్యం అందించారు. వీటిలో 2 పశువులకు గర్భం ఎదుగుదలకు, 3 చూడు పరీక్షలు, ఎదకు వచ్చిన 2 పశువులకు వీర్యము ఇంజెక్షన్ లు, 14 జీవాలకు నట్టల నివారణ,2 పశువులు ఎదకు రావడం ,6 గర్భం వాపు నిమిత్తం, 4 అరుగుదలకు , 2 బొడ్డు వాపు దూడలకు,3 కాళ్ళ నొప్పు, అలాగే 55 కోళ్ళు,30 గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విజయవాడ సీతారామపురం శ్రీ సత్య సాయి బాబా ట్రస్టు నిర్వాహకులు రూ.8 వేల విలువ గల మందులు, ఇంజక్షన్ల ను ఉచితంగా పశుపోషకులకు పంపిణీ చేశారు. పశుపోషకులు మూగ జీవాల పెంపకం పట్ల జాగ్రత్తలు తీసుకో వాలని పశువైద్య ఉన్నతాధికారి హరీష్ తెలియ జేశారు. వాటికి తరచూ వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి సకాలంలో వైద్యం చేయిస్తే రోగాల బారి నుంచి బయటపడవచ్చు అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దత్తత గ్రామాల ఇంచార్జ్ టీజేఆర్ గుప్తా,వెల్లటూరు గ్రామానికి చెందిన నాయకులు పచ్చిగోళ్ల బాలకృష్ణ, సేవా దళ్ ఇంచార్జ్ ఎన్. తులసీరామ్, కె. ఈశ్వర్, సేవాదళ్ సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..







గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : గుడివాడ గ్రేడ్1 గ్రంధాలయం నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని గుడివాడ డివిజన్ డీఎస్పీ ధీరజ్ వినీల్ ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అలాగే వారు తన బాల్యం లో గ్రంధాలయాలు ఏ విధం గా ఉపయోగించుకుని తను ఉన్నత స్థాయి ఎలా చేరుకున్నాను అని తెలియజేశారు. అలాగే గ్రంధాలయాలు ఉపయోగించుకుని తమ ఉజ్వల భవిష్యత్ కి పునాదులు వేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి ఎం.వి.డి.టి నగేష్, కవి వసుధ బసవేశ్వరరావు సిబ్బంది పాఠకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తదుపరి చిన్నారులు కు లెమన్ అండ్ స్పూన్ మరియు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించడం జరిగింది.

**రాజేంద్రనగర్ శాఖ గ్రంథాలయం నందు.. :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం ఉదయం శాఖ గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించటమైనది. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి, అవిర్నినేని వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విశ్రాంత ఉద్యోగి గుర్రం వెంకటేశ్వరరావు, తిరుమల రావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకరాలు పి శాంతి, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు,

**చౌటపల్లి శాఖ గ్రంధాలయం నందు.. :** గుడివాడ మండలం చౌటపల్లి శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగినది.



గుడివాడ పట్టణం బేతవోలులోని విజయవాడ రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ పక్కన రాజులపాటి వీరబాబు గార్డెన్ లో ఈ నెల 16వ తేదీన జరిగే గుడివాడ గౌడ సంఘీయుల కార్తీక వనసమారాధన, గౌడ కుటుంబాల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో గౌడ బంధువులందరూ కుటుంబ సమేతంగా రావాలని కోరుతూ ఆ సంఘం నాయకురాలు, తెలుగు మహిళా పట్టణ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి శుక్రవారం స్థానిక 16వ వార్డులో ఇంటింటికీ వెళ్ళి ఆహ్వాన పత్రికలను అందజేసి, అందరినీ ఆహ్వానిస్తున్న దృశ్యం..
–గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) :

# చంద్రబాబు లోకేష్ ల కృషివల్లే ఏపీకి భారీ పెట్టుబడులు


● చంద్రబాబు విజనరీ పై నమ్మకం ● ఏపీకి పెట్టుబడులు దిశను మార్చే చారిత్రాత్మక వేదిక.....



**అమరావతి,నవంబర్ 15 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజినరీపై నమ్మకముతో పరిశ్రమలు పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయని ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు లోకేష్ లు కష్టపడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సి॥ సమ్మిట్ విశాఖలో జరిగిన సి॥ భాగస్వామ్య సదస్సు ప్రభుత్వం కృషికి నిదర్శనంగా విజయంగా నిలిచిందని ఆయన తెలిపారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం ప్రభుత్వం పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్ ను చూపిందని ఆయన అన్నారు. మొత్తం 410 ఎంఓయూల ద్వారా రూ.11,91,972 కోట్ల పెట్టుబడులు, 13,32,445 ఉద్యోగాలు సిద్ధం కావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యమని అంచనాలకు మించి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు పరుగెత్తి రావడం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ ల నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్పైకి వచ్చిందని నిరూపించిందని. సదస్సుకు ఒక రోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలైందని ఆయన తెలిపారు. రూ.3,65,304 కోట్లు పెట్టుబడులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలో విశ్వాసం ఎలా ఉందో తేటతెల్లమైందని తొలి రోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, వాటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు నమోదవడం ఏపీ అభివృద్ధికి గట్టి బలం. సీఎం సమక్షంలో 41 ఒప్పందాలతో రూ.3.50 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.16 లక్షల ఉద్యోగాలు రావడం విశాఖ సదస్సు ప్రభావాన్ని స్పష్టం చేసిందని, మంత్రుల సమక్షంలో 324 ఒప్పందాల ద్వారా రూ.8,41,786 కోట్ల పెట్టుబడులు రావడం చరిత్రలో నిలిచిపోయే మైలురాయి. ఏపీ సీఆర్ ఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐ అండ్ ఐ, పరిశ్రమలు- వాణిజ్యం, ఐటీ, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలమని. సమ్మిట్ ద్వారా పెట్టుబడుల కొత్త యుగానికి నాంది పలుకుతూ గ్లోబల్ దృష్టిని మళ్లీ సారించిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ని పెట్టుబడుల గమ్యస్థానంగా నిలపడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మరొకసారి తన ప్రవీణాన్ని నిరూపించుకున్నారని ఆయన తెలిపారు. విశాఖ సి॥ సమ్మేట్ రాష్ట్ర అభివృద్ధి మళ్లీ వేగంగా దూసుకుపోతుందని నమ్మకాన్ని ప్రపంచానికి తెలియజేసిందని ఆయన తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో 2019 -24 మధ్య పెట్టుబడులు రాష్ట్రాన్ని పూర్తిగా వదిలి వెళ్ళిన నేపథ్యంలో ఈ సదస్సు కొత్త ఆశను కొత్త దిశను చూపించిందని ఆయన తెలిపారు. చంద్రబాబు తెచ్చిన పెట్టుబడులను తరిమేయడమే కాక పెట్టుబడి వాతావరణాన్ని నాశనం చేసి తరిమివేసిన పాలనగా జగన్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయారని ఆయన విమర్శించారు. “గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మేట్ “ అంటూ పెద్ద డ్రామాలు చేసిన పెట్టుబడులను తీసుకురావడంలో జగన్ పాలన ఘోరంగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. నేడు ఆంధ్రప్రదేశ్కి గూగుల్ రిలయన్స్ బ్రూక్ ఫీల్డ్ హీరో రెవెన్యూ వంటి గ్లోబల్ కంపెనీలు తిరిగి రావటం భారీ పెట్టుబడులు ప్రకటించడం చంద్రబాబు విజన్ లోకేష్ కృషివల్లే సాధ్యమైందని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ముందుకు వెళుతుంది రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చే వాతావరణంలో చంద్రబాబు కల్పించారు చంద్రబాబు వేసిన బ్లాక్ ఫారం ను అందరూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ లో వ్యాపారం చేసుకోగలమని పెట్టుబడును దారులు చంద్రబాబును చూసి నమ్ముతున్నారని ఇక బెదిరింపులు ఉండవని నమ్మకముతోనే పెట్టుబడులకు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్కు వస్తున్నారని ఆయన కొనియాడారు ఐదేళ్ల జగన్ హయాంలో కంపెనీలన్నీ ఏపీ నుంచి వెళ్లిపోయాయని పాతర్ల రమేష్ తెలిపారు.

# నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మైనార్టీలు

●మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,నవంబర్ 15 (వార్తాప్రభ) :** శనివారం స్థానిక కాకాని నగర్ నందు గల ఎమ్మెల్యే కార్యాలయంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం మంజూరు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా భారీగా రూ90 కోట్ల రూపాయలు విడుదల చేసినందుకుగాను పట్టణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమాం జాని ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు మరియు కూటమి నేతలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా పాల్గొంటూ పాలాభిషేకం నిర్వహించారు. పాలాభిషేకం అనంతరం మైనారిటీ నాయకులు మాట్లాడుతూఈ నిర్ణయంతో మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న సంక్షేమ చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఇమామ్,మౌజన్ లతో సహా అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్రయం ..ఈ మూడు కలిసి ప్రజలకు మరింత న్యాయం, మంచి పాలన అందిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ పితాన్ మేస్త్రి, పఠాన్ బుడేమియా ఖాన్,షేక్ ఖాజా,షేక్ హనీఫ్, ఉద్దండు, అసిన్ పాషా,ఇమామ్,మౌలాలి లతోపాటు తదితర మైనార్టీ నాయకులు మరియు ఇమాం,మౌజన్లు,తెదేపా మైనార్టీ నేతలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులను మెంబర్స్ గా గెలిపించండి

-బహుజన న్యాయవాదులకు, డా. పోతుల నాగరాజు పిలుపు




**అనంతపురం,నవంబర్ 15 (వార్తాప్రభ) :** న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం పని చేసే వారినే ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికలలో గెలిపించండని బహుజన న్యాయవాదులకు విజ్ఞప్తి చేస్తూ, అదే విదంగా న్యాయ వాదులకు ఉన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి, ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ దృష్టి కి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం కోసం పని చేసే వారికి ఓటు వేయాలని లేకుంటే పదవులను అడ్డుపెట్టుకొని సొంత వ్యాపారం, న్యాయ విద్య తో వ్యాపారం వ్యక్తికి గత పైరవీలు చేసుకొని సొంత కాలేజ్ ల మనుగడ కోసం పని చేసే వారికీ ఈ ఎన్నికలలో ఓడించి బుద్ధి చెప్పండని బహుజన న్యాయవాదులకు, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది డా. పోతుల నాగరాజు పిలుపు నిచ్చారు. అదే విదంగా న్యాయవాదులకు సొంత ఇంటి నిర్మాణం కోసం ఇళ్ల స్థలము కేటాయించాలని, మెడికల్ సౌకర్యం కోసం 25 లక్షలు రూపాయల వరకు ఉచితంగా న్యాయవాదులకు అందించాలని, కొత్త గా న్యాయవాది వృత్తి లోకి వచ్చిన వారికీ ప్రతి నెల 15 వేల రూపాయలు స్టైఫండ్ ప్రభుత్వం ఇవ్వాలని, అకాల మరణం పొందిన న్యాయవాదుల కుటుంబంకు 50 లక్షలు రూపాయలు పరిహారం అందే విదంగా ప్రభుత్వం బార్ కౌన్సిల్ అఫ్ ఇండియా సహాయం చేయాలని, బార్ కౌన్సిల్ మెంబెర్స్ ఎన్నికల లో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని, హైకోర్టు, సుప్రీం కోర్ట్ న్యాయ మూర్తుల నియామకాలలో రిజర్వేషన్ల ను అమలు చేయాలని ఆవిధంగా డిమాండ్ చేసే వారికీ మీ ఓటు వేయాలని రాష్ట్రం లో పోటీ లో ఉన్న బీసీ ఎస్టీ ఎస్సీ, మైనారిటీ మెంబెర్స్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండని ప్రతి బహుజన న్యాయవాద సోదర, సోదరి కి డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు

# అభివృద్ధి పథంలో మల్లవల్లి పారిశ్రామిక వాడ

-ఎం ఓ యు కుదుర్చుకున్న పారిశ్రామిక వేత్తలు




**హనుమాన్ జంక్షన్,నవంబర్ 15 (వార్తాప్రభ) :** సమ్మిట్ 2025 సందర్భంగా రెండు ప్రధాన పరిశ్రమల పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి. ఈ రెండు ప్రాజెక్టులు కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ సమీపం మల్లవల్లిలో స్థాపించబడి, ఆ ప్రాంతాన్ని కొత్త పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నాయి. మల్లవల్లిలో అరధ్య బయో ఫ్యూయల్ CBG ప్లాంట్ స్థాపన అరధ్య బయో ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఎం. శ్రీనివాస్ (చైర్మన్), ఎం. సిందూర చౌదర్య, ఎం. అరధ్య, ముప్పిడి నరసింహ రాజు ప్రభుత్వంతో ఎం ఓ య పై సంతకం చేశారు. ఈ ఒప్పందం గౌరవ మంత్రి గత్తిపాటి రవి సమక్షంలో జరిగింది. కంపెనీ మల్లవల్లిలో పెద్దస్థాయి Compressed Bio Gas (CBG) ప్లాంట్ ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్లాంట్: వ్యర్థాల నుండి స్వచ్ఛమైన బయో-గాస్ ఉత్పత్తి గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహం రవాణా రంగంలో పర్యావరణహిత ఇంధనాన్ని అందించడం స్థానిక రైతులకు బయోమాస్ విక్రయ అవకాశాలు ప్రాంతీయ ఉపాధి సృష్టి వంటి ప్రయోజనాలను అందిస్తుంది. మల్లవల్లిలో విశ్వ శ్రీ ప్రోటీన్ ు ఎగ్-ప్రోటీన్ ప్లాంట్ స్థాపన విశ్వ శ్రీ ప్రోటీన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున వ్యవస్థాపక దర్శకులు శ్రీ పద్మభూషణ దుక్కిపాటి ప్రభుత్వంతో MoU పై సంతకం చేశారు. ఈ ఒప్పందం గౌ. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టీజే భారత్ సమక్షంలో జరిగింది. కంపెనీ మల్లవల్లిలో అధునాతన ఎగ్-ప్రోటీన్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయనుంది, దీని ద్వారా: విలువ ఆధారిత వ్యవసాయ ప్రాసెసింగ్ ఎగుమతి సామర్థ్యం పెరుగుదల రైతులకు స్థిరమైన మార్కెట్ గ్రామీణ ఆర్థికాభివృద్ధి కలుగనున్నాయి. కృష్ణా జిల్లాకు భారీ పారిశ్రామిక పురోగతి ఈ రెండు ప్రాజెక్టులు మల్లవల్లిలో: భారీ పెట్టుబడులను ఆకర్షించనున్నాయి వందలాది ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి గ్రీన్ ఎనర్జీ & ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తాయి కృష్ణా జిల్లాలో సమతుల్య పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేస్తాయి.

# హనుమాన్ జంక్షన్ లో సీనియర్ జర్నలిస్ట్ రాజా జన్మదిన వేడుకలు

**హనుమాన్ జంక్షన్,నవంబర్ 15 (వార్తాప్రభ) :** మేడేపూడి రాజా జన్మదిన వేడుకలు శుక్రవారం ఉదయం, రాత్రి హనుమాన్ జంక్షన్, వీరవల్లి లో మిత్రులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. అభిమానుల హర్షధ్వానాల శుభాకాంక్షల మధ్య కేక్ కట్ చేశారు. శాలువాలతో పూలదండలతో ముంచెత్తారు. శుభాకాంక్షలు తెలియజేసి కట్ చేసిన కేక్ ను తినిపించారు. రాజా సేవలను ప్రశంసించారు. మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని ఆకాన్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు,వేగుంట రామారావు, చింతల వెంకట శివ అప్పారావు, వేగిరెడ్డి నాని, వేగిరెడ్డి బాలాజీ, ముప్పాళ్ళ కిరణ్, కాకుల శ్రీను,జర్నలిస్టులు చలమలశెట్టి శ్యామ్,రొంపల్లి అచ్యుత రావు,తోట శ్రీనివాసరావు, ఎల్ వి ఎస్ రమేష్, యనమదల ఈశ్వర్ తేజా,మిత్రులు పైడి సుధాకర్ ,కొల్లి బుజ్జి, బోయపాటి ప్రసాద్, ఎనికేపల్లి వేణు, వెనిగళ్ళ ఫణి, గూడవల్లి అవినాష్, గూడవల్లి మధుసూదన రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ నేటి తరం యువ రాజకీయ నాయకులకు ఆదర్శం..

-బి.సి.నేత బేరి రామచందర్ యాదవ్





**జూబ్లీహిల్స్, నవంబర్ 15 (వార్తాప్రభ) :** బీసీ యువ నాయకుడు మరియు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నేటి తరం యువ రాజకీయ నాయకులకు ఆదర్శం అని తెలంగాణ రాష్ట్ర బీసీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా బిల్డర్ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలో రహమత్ నగర్, బోరబండ మరియు రాజీవ్ నగర్ ప్రాంతాల బీసీ నాయకులు జూబ్లీహిల్స్‌లో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల సంఘం మాజీ చైర్మన్ రాజయ్య యాదవ్, సంగారెడ్డి జిల్లా యాదవ్ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు శంకర్ ముదిరాజ్, బీసీ నాయకులు పాములేటి యాదవ్, సుబ్బయ్య యాదవ్ మరియు ఇతర బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప ఎన్నికలో విజయం సాధించినందుకు బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ నాయకులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవడానికి బీసీ నినాదమే కారణమని అన్నారు. యువ రాజకీయ నాయకుడు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, బీసీల ఐక్యత వల్లే ఈ విజయం సాధ్యమైందని, నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో యువ బీసీ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ స్థానం సంపాదించారని ఆయన అన్నారు. భవిష్యత్తులో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చాటాలని బీసీలకు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# సెక్యులరిజం ప్రమాదంలో పడుతోంది - డాక్టర్ జి.సమరం






**విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) :** “భారత రాజ్యాంగంలోని సెక్యులరిజం ఒక అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య స్తంభం. కానీ ఈనాడు సెక్యులరిజం ప్రమాదంలో పడుతోంది. సెక్యులరిజాన్ని రాజకీయాల ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టడం జరుగుతోంది, వక్రీకరించడం జరుగుతోంది. కుల, మత భావోద్వేగాలను రెచ్చగొట్టడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం ఉంటోంది. ఈ పరిస్థితి ప్రజాస్వామ్య భవిష్యత్తుకే ప్రమాదకరం” అని నాస్తిక కేంద్రం ఛైర్మన్ డా? సమరం పేర్కొన్నారు. గోరా 123వ జయంతి సందర్భంగా “భారతదేశంలో సెక్యులరిజం” పై నాస్తికకేంద్రంలో ఏర్పాటు చేసిన సెమినార్ లో ఆయన ముఖ్య వక్తగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ సెక్యులరిజంలో మతం వేరు, రాజకీయాలు వేరు అన్నారు. ప్రభుత్వం ఏ మతాన్ని ప్రోత్సహించకూడదన్నారు. ప్రతి పౌరుడుని ఒకేలా చూడాలన్నారు. ప్రజాధనాన్ని మత పండుగల కోసం వినియోగించకూడదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మతపర చిహ్నాలు, పూజలు ఉండకూడదన్నారు. చట్టాలు మతగ్రంథాల ఆధారంగా కాకుండా న్యాయసమానత ఆధారంగా ఉండాలన్నారు. విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందే విధంగా విద్యార్థులలో ప్రశ్నించే తత్వం, రీజనింగ్ ఉండాలన్నారు. పాఠ్య పుస్తకాల్లో మతపరమైన అంశాలు ఉండకూడదన్నారు. నైతికత, సహానుభూతి, సమానత్వం వంటి మానవతా విలువలపై విద్య ఉండాలన్నారు. విద్యాలయాలు, ఉద్యోగాల అప్లికేషన్ ఫారమ్స్ కులం, మతం కాలమ్స్ ఐచ్ఛికంగా ఉండాలి కానీ కంపల్సరీగా తెలియచేయమనడం సెక్యులర్ దృక్పథానికి పూర్తిగా వ్యతిరేకం అన్నారు. కులం, మతం అనేది రాజ్యాంగబద్ధంగానే పూర్తి వ్యక్తిగత విషయమని, దేవుడిని నమ్మడం, నమ్మకపోవడం, కులం, మతం రాయడం, రాయకపోవడం పూర్తిగా వ్యక్తి ఇష్టం మీదే ఉండాలి కానీ ఈనాడు. ప్రభుత్వం చాలా చోట్ల అటువంటి వెసులబాటు లేకుండా నిర్బంధ నిబంధనలు విధిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. సెక్యులరిజం అటు ప్రభుత్వపరంగానూ, ఇటు సమాజంలో వ్యక్తిగతంగానూ సమానత్వానికీ, మానవత్వానికీ ప్రతీకగా ఉంటుందని, దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికీ, సమాజానికీ ఉందన్నారు. ఈనాడు ప్రభుత్వపరంగా బహిరంగంగా మతపక్షపాతం, కులపక్షపాతం చూపించడం ఉంటోందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘనేనని అన్నారు. సెక్యులరిజం ప్రమాదంలో పడుతున్న ఈ తరుణంలో నాస్తికులు, హేతువాదులు, అభ్యుదయవాదులు, కమ్యూనిస్టులు చైతన్యవంతులై భారతదేశ భవిష్యత్తుని చక్కగా తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేకంగా యువతలో అసలైన రాజ్యాంగ స్ఫూర్తిని నింపాలన్నారు. నియంత, రశ్మి కూడా ఈ సందర్భంగా ప్రసంగించారు. అనంతరం పలువురు వక్తలు సెక్యులరిజం కాపాడటం విషయంలో గోరా చేసిన కృషిని కొనియాడారు. తొలుత డి.రవికుమార్ సభకు స్వాగతం పలకగా సకల వందన సమర్పణ చేసారు. ఉభయ రాష్ట్రాల నుంచి పలువురు గోరాగారి అనుయాయులు, యువత ఈ సమావేశంలో పాల్గొన్నారు

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





చంద్రగూడెంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించిన ఎమ్మెల్యే

**మైలవరం,నవంబర్ 15 (వార్తాప్రభ) :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచించారు.మైలవరం మండలంలోని చంద్రగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, విక్రయించిన ధాన్యాన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ శనివారం పరిశీలించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారికి లభిస్తున్న ధరల గురించి తెలుసుకున్నారు. తమకు గిట్టబాటు ధర లభిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం “ఎ” గ్రేడ్ రకం ఒక్కో క్వింటాకు రూ.2389 లు, ధాన్యం సాధరణ రకం రూ.2369 లు రైతులకు ప్రభుత్వం మద్దతు ధరలుగా నిర్ణయించి చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ, పిఎసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు, మైలవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, మైలవరం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్, పిఎసిఎస్ సెక్రటరీ, ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.


# టెక్నాలజీ యొక్క ఉత్తమ బాట వేద్దాం - ట్రైని ఎస్ ఐ ఉమామహేశ్వర రెడ్డి



**విస్సన్నపేట,నవంబర్ 15 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ టెక్నో పాఠశాలలో సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులకు తెలియజేయవలసిందిగా ట్రైనీ ఎస్ ఐ ఉమామహేశ్వర రెడ్డి సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ ను దుర్వినియోగం చేస్తూ వారి యొక్క విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారని భవిష్యత్తు తరాలకు వారధిగా సాంకేతిక రంగంలో మారుతున్న విప్లవాత్మకమైన మార్పులను సరి అయిన దిశలో వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. చదువులో ఆటలలో పోటీపడి ర్యాంకులు సాధించాలని అది ఆరోగ్యకరమైన పోటీ అయి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ వేమన నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ గోపి,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి , ఇంచార్జ్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ సుత్రామ బ్రహ్మశ్రీ రాపాక ఏకాంబరాచార్యులు

-5వ స్మారక సాహితీ పురస్కారం -2025



**గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ‘సాహితీ సుత్రామ’ బ్రహ్మశ్రీ రాపాక ఏకాంబరాచార్యులు 85 వ జయంతి ని పురస్కరించుకుని ది.16.11.2025 (ఆదివారం) ఉదయం గం.9.30 ని.లకు గుడివాడ పట్టణంలోని శ్రీనివాస సెంటర్ నందు వేంచేసియున్న విశ్వబ్రాహ్మణ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిస్మారక సాహితీ పురస్కార సభ ఏర్పాటు చేయడమైనది తెలియజేయుటకు మిక్కిలి సంతోషిస్తున్నాము. ప్రధాన పురస్కార గ్రహీత ‘భాషా ప్రవీణ’ బ్రహ్మశ్రీ డాక్టర్ బెజ్జంకి జగన్నాధాచార్యులు విశ్రాంత తెలుగు పండితులు, ప్రముఖ కవి, రచయిత, మాచర్ల పురస్కార గ్రహీతలు 1.డాక్టర్ టి. పార్థసారథి విశ్రాంత విద్యాశాఖాధికారి, ప్రిన్సిపాల్ అండ్ అకడమిక్ డైరెక్టర్, ప్రకాశం అకాడమీ, ఏలూరుప్రముఖ కవి, రచయిత, ప్రధాన ప్రణాళికాధికారి, శ్రీశ్రీ కళావేదిక 2.శ్రీ పోకూరి చంద్రశేఖర్ విశ్రాంత పర్యవేక్షణాధికారి, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, అనంతరం ప్రముఖ కవి, రచయిత, జ్యోతిష ప్రవీణ 3.బ్రహ్మశ్రీ డాక్టర్ తియ్యబండి కామేశ్వరరావు ప్రొఫెసర్, వి.వి.ఐ.టి., నంబూరు బహుభాషా(సంస్కృతం, హిందీ, ఆంగ్లం) పండితులు, భాషానువాద సాంకేతిక కర్త (తెలుగు -సంస్కృతం-ఆంగ్లం), శాస్త్ర పరిశోధకులు. కావున, సంఘీయులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, బంధువులు, సాహితీ అభిమానులు / ప్రియులు యావన్మంది సకాలంలో విచ్చేసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, కృష్ణా జిల్లా శాఖ (రి.నెం. 190/2024) అధ్యక్షులు బ్రహ్మశ్రీ చింతలూరి సత్యనారాయణ కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188